www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 167 మంగళవారం, నవంబర్ 03, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

విదేశీ శక్తుల చేతిలో రాహుల్ పావు

రాహుల్ గాంధీపై నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ,నవంబర్ 02 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు చేశారు. విదేశీ శక్తుల ప్రోద్బలంతో దేశంలో అశాంతి సృష్టించేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని, రాజ్యాంగ సంస్థలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.హర్యానాలోని మిగతా2లో...

లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ

- టాస్క్‌అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఒప్పందం.. 643 కళాశాలల్లో అమలు



క్లీన్ సిటీ.. సిగ్నల్ ఫ్రీ హైదరాబాద్!

నగర పరిశుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ.. ఇంటింటికీ ప్రతిరోజూ చెత్త సేకరణ తప్పనిసరి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.. అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు

మున్సిపల్ శాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,నవంబర్ 02 : భాగ్య నగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకుండా చూడాలని, ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ చెత్త సేకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై మిగతా2లో...





తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం!

కాంగ్రెస్ పాలనపై అమిత్ షా విమర్శలు

హైదరాబాద్ మహాపాదయాత్రలో కేంద్ర హోంమంత్రి పిలుపు..

కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపేలా ప్రసంగం

హైదరాబాద్,నవంబర్ 02 : తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో బీజేపీ నిర్వహించిన మహాపాదయాత్ర ముగింపు సందర్భంగా మొజంజాహి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై మిగతా2లో...

ఏపీ పురపోరులో నేడు అసలు సమరం!

ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు.. మధ్యాహ్నం నుంచి ఫలితాల వెల్లడి

13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలపై ఉత్కంఠ



షరతులు అంగీకరిస్తే రెండు రోజుల్లో హార్ముజ్ జలసంధి తెరుస్తాం

- అమెరికా ఆంక్షలు ఎత్తివేసి, సైనిక బలగాలను తగ్గించాలని ఇరాన్ డిమాండ్



‘మురసు’ తుపాను ముప్పు..

- ఏపీ, తెలంగాణకు రెడ్ అలర్ట్!

దక్షిణ కోస్తా వైపు దూసుకొస్తున్న తీవ్ర తుపాను.. గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం

తెలంగాణలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



పల్లె యువతకు కేటీఆర్ భరోసా..

- ఏఐతో ప్రపంచస్థాయి అవకాశాలు!
- నానక్‌రామ్‌గూడలో క్యాంపస్ హబ్
- ఏఐ ప్రారంభం.. గ్రామీణ యువత ప్రతిభకు ప్రశంసలు
- హైదరాబాద్‌కే ఐటీ పరిమితం కావొద్దు.. పల్లెల్లోనూ సాంకేతిక సంస్థలు రావాలి: కేటీఆర్



ఢిల్లీని కమ్మేసిన కాలుష్య మేఘాలు

- 324కు చేరిన గాలి నాణ్యత సూచీ.. గ్రాప్-2 ఆంక్షలు అమల్లోకి



తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని?..

అమిత్ షాకు మంత్రి పొన్నం సూటి ప్రశ్న

విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదు? బీజేపీ ఇచ్చిన హామీల సంగతేంటి?

ఎల్‌నినో కరువు నేపథ్యంలో రాష్ట్రానికి తక్షణ సాయం అందించాలని డిమాండ్

క్లీన్ సిటీ.. సిగ్నల్ ఫ్రీ హైదరాబాద్!

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నగర అభివృద్ధి, చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై ఆయన కీలక సూచనలు చేశారు.**చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు** హైదరాబాద్‌లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. ఇంటింటికీ ప్రతిరోజూ చెత్త సేకరణ జరిగేలా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. నగరంలోని రహదారులు, వీధులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా నిరంతరం చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వాటి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.**శుద్ధి చేసిన నీటితోనే పనులు** నగరంలో శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని విస్తరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను పెంచాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కులు, పచ్చదనం నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను విస్తరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.**ట్రాఫిక్ కష్టాలకు చెక్** మరోవైపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సిగ్నల్ ఫ్రీ ప్రయాణానికి అనువుగా అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

పక్కా ప్రణాళికతో ముందుకు నగరంలో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ అంశాలను సమన్వయంతో చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌ను పరిశుభ్రత, సులభమైన రవాణా వ్యవస్థ కలిగిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

నిలదీశారు.**కాంగ్రెస్‌పై విమర్శలు.. ఎస్ఐఆర్‌కు మద్దతు** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తప్పుబట్టారు. ఓటర్ల జాబితాలో ఉన్న అక్రమాలను సరిదిద్దడం, చనిపోయినవారి పేర్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారి పేర్లు, నకిలీ ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.**చొరబాటుదారుల అంశంపై ఆరోపణలు** ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీపై కూడా అమిత్ షా విమర్శలు చేశారు. ఓటు హక్కుల పరిరక్షణ పేరుతో చొరబాటుదారులకు మద్దతుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీ పడబోదని స్పష్టం చేశారు.**మోదీ నాయకత్వంపై ప్రస్తావన** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజల మద్దతుతోనే బీజేపీ ఎన్నికల్లో విజయాలు సాధిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.**సర్దార్ పటేల్ సేవలు గుర్తుచేస్తూ..** హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చరిత్రను ప్రస్తావించిన అమిత్ షా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పాత్రను గుర్తుచేశారు. హైదరాబాద్ విముక్తి కోసం పటేల్ చేసిన కృషి చారిత్రాత్మకమని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, అభివృద్ధి అంశాల్లో బీజేపీ తన వైఖరిని ప్రజలకు వివరించాలని అన్నారు.**తెలంగాణలో బీజేపీ బలోపేతమే లక్ష్యం** రాష్ట్రంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నించాలని సూచించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు.మొత్తంగా హైదరాబాద్ మహాపాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా చేసిన ప్రసంగం తెలంగాణలో బీజేపీ రాజకీయ కార్యాచరణ, కాంగ్రెస్ ప్రభుత్వంపై పార్టీ విమర్శలు, ఎస్ఐఆర్ అంశాల చుట్టూ సాగింది.

'మురసు' తుపాను ముప్పు..

హైదరాబాద్,నవంబర్ 02 :
బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాతా వరణ శాఖ అప్రమత్తమైంది. ముఖ్యంగా తెలంగాణ లోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. నెల్లూరు నుంచి నర్సాపురం మధ్య ఒంగోలు సమీ పంలో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజామున తుపాను తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉండటంతో మత్స్యకా రులు వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు.

తెలంగాణలో నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. నవంబర్ 3న ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

తుపాను ప్రభావం నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సూచనలు పాటించాలని కోరుతున్నారు.

పల్లె యువతకు కేటీఆర్ భరోసా..

హైదరాబాద్,నవంబర్ 02 : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రపంచస్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నలుగురు యువకులు కలిసి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సంస్థను స్థాపించడం అభినందనీయమని ప్రశంసించారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సోమవారం క్యాంపస్ హబ్ ఏఐను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం వేగంగా ఏఐ యుగంలోకి అడుగుపెడుతోందని, విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు సహా అన్ని రంగాల్లో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషించబోతోందని అన్నారు. ఏఐని చూసి భయపడాల్సిన అవసరం లేదని, అది మానవాళి అభివృద్ధికి దోహదపడే సాధనమని పేర్కొన్నారు. యువత కొత్త సాంకేతికతలను నేర్చుకుంటూ భవిష్యత్తు అవసరాలకు సిద్ధం కావాలని సూచించారు.ఐటీ రంగం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పల్లెల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడటమే కాకుండా, సొంతంగా సంస్థలు స్థాపించి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓ గ్రామంలో వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగానికి ప్రయత్నాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. రైతులకు పంటల సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఏఐ ఆధారిత కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. సాంకేతికతను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని, దుర్వినియోగానికి పాల్పడకూడదని సూచించారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాలనలోనూ ఏఐ కీలకంగా మారుతుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఏఐ సాంకేతికతను అనుసంధానించి, తెలంగాణవ్యాప్తంగా ఐటీ రంగాన్ని విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ యువతలోని సృజనాత్మకతకు తగిన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్రం సాంకేతిక రంగంలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని?..

హైదరాబాద్,నవంబర్ 02 : హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. తెలంగాణకు సంబంధించిన విభజన హామీలు, కేంద్ర నిధులు, రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఎంత నిధులు ఇచ్చిందో, రాష్ట్రం నుంచి ఎంత పన్ను వసూలు చేస్తోందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో బీజేపీ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలపైనా సమాధానం చెప్పాలని పొన్నం సవాల్ విసిరారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీలు ఏమయ్యాయని కేంద్ర హోంమంత్రిని నిలదీశారు.తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్రం ముందుకు రావాలని సూచించారు. దేశంలో 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిందని, కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తోందని అన్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపైనా మంత్రి ప్రశ్నలు సంధించారు. విదేశీయుల ఓట్లు తొలగించామని చెబుతున్న బీజేపీ నేతలు.. ఎంతమందిని దేశం నుంచి వెనక్కి పంపించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఓట్ల తొలగింపు ఫారాల పంపిణీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే జరుగుతోందని ఆరోపించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా? అని అమిత్ షాకు సవాల్ విసిరారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలపై సమాధానాలు ఇవ్వకుండా రాజకీయ విమర్శలకే పరిమితమైందని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

విదేశీ శక్తుల చేతిలో రాహుల్ పావు

(మొదటి పేజీ తరువాయి)

రోహ్‌తక్‌లో ఆదివారం నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో.. అరాచకత హటావో' పాదయాత్రలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ప్రజాస్వామ్యం గెలిచిందని, ఓడినప్పుడు ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేస్తోందని విమర్శించారు. దేశం గాంధీ కుటుంబం ఆదేశాలతో కాకుండా రాజ్యాంగం ప్రకారమే నడవాలని పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను నితిన్ నబీన్ ఖండించారు. 1984 సిక్కుల ఊచకోత ఘటనను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నాయకత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు జయంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పురపోరులో నేడు అసలు సమరం!

అమరావతి,నవంబర్ 02 : ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఆదివారం జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు 138 కౌంటింగ్ కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నారు.ఈ ఎన్నికల్లో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు సంబంధించిన స్థానాలకు పోటీ జరిగింది. 13 మేయర్ పదవులకు 153 మంది, 70 మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు 367 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఐదు జిల్లాల్లోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 13 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం రీపోలింగ్ నిర్వహించడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తయింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో ఈ ఫలితాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికార కూటమి తమ పట్టును నిరూపించుకోవాలని భావిస్తుండగా, ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కూడా మెరుగైన ఫలితాలపై ఆశలు పెట్టుకుంది. దీంతో ఎవరి బలం ఎంత? ప్రజలు ఎవరికి పట్టం కట్టారు? అన్నది నేడు తేలనుంది.

షరతులు అంగీకరిస్తే రెండు రోజుల్లో హార్ముజ్ జలసంధి తెరుస్తాం

హైదరాబాద్,నవంబర్ 02 :అమెరికా తమ షరతులను అంగీకరిస్తే రెండు రోజుల్లో హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ తెలిపారు. షరతుల అంగీకారంపైనే ఈ ప్రణాళిక ఆధారపడి ఉంటుం దని, ఆ తర్వాతే తదుపరి చర్చలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.హార్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలకు ఇరాన్, ఒమన్ అంగీకరించిన కొత్త మార్గాన్ని అమెరికా గుర్తించాలని విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కోరారు. అమెరికా ఆంక్షలు, నౌకాదళ దిగ్బంధనాన్ని తొలగిం చడంతో పాటు ప్రాంతంలో సైనిక బలగాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలకడం, విదేశాల్లో నిలిపివేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం, చమురు రంగంపై ఆంక్షలు ఎత్తివేయడం కూడా ఇరాన్ ప్రధాన డిమాండ్లలో ఉన్నాయి. మధ్యవర్తుల ద్వారా అమెరికాతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ అధికారులు తెలిపారు.

ఢిల్లీని కమ్మేసిన కాలుష్య మేఘాలు

న్యూఢిల్లీ,నవంబర్ 02 : దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చింది. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 324కు చేరడంతో అధికారులు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్)-2 ఆంక్షలను సోమవారం నుంచి అమల్లోకి తెచ్చారు.అక్టోబర్ 31న 117గా ఉన్న ఏక్యూఐ నవంబర్ 1న 261కు, సోమవారం 324కు పెరిగింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులే కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.కాలుష్యాన్ని నియంత్రించి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఏక్యూఐ స్థాయిని బట్టి నాలుగు దశల్లో గ్రాప్ ఆంక్షలు అమలు చేస్తారు.

లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ

హైదరాబాద్,నవంబర్ 02 :
తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) మధ్య సోమవారం ఈ మేరకు ఒప్పందం కుదిరింది.రాష్ట్రవ్యాప్తంగా టాస్క్‌కు అనుబంధంగా ఉన్న 643 కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తారు. ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులు అందుబాటులో ఉంటాయి.శిక్షణలో చేరిన విద్యార్థులకు ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా 900కు పైగా డిజిటల్ కోర్సులను ఏడాది పాటు ఉచితంగా అందించనున్నారు. అంతర్జాతీయ ధ్రువీకరణ పరీక్షలకు రాయితీ వోచర్లు, పరిశ్రమల నిపుణులతో సమావేశాలు, హ్యాకథాన్‌లు నిర్వహిస్తారు. శిక్షణ పూర్తి చేసిన అర్హులైన విద్యార్థుల కోసం టాస్క్ ప్రత్యేక ఉద్యోగ మేళాలు నిర్వహించనుంది. కళాశాల అధ్యాపకులకూ ఏఐ, క్లౌడ్ సాంకేతికతల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం, కళాశాలలు, విద్యార్థులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని మంత్రి వెల్లడించారు.
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐఆర్‌సీ సదస్సు

హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు చేయాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,నవంబర్ 02 : హైదరాబాద్‌లో నిర్వహించనున్న 85వ భారత రహదారుల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సదస్సును ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్వహించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 19 నుంచి 22 వరకు హైటెక్స్‌లో జరగనున్న ఈ జాతీయ సదస్సుకు దేశ, విదేశాల నుంచి సుమారు 3 వేల మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.సదస్సుకు కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. సుమారు 400 ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతినిధులకు వసతి, రవాణా, ఆతిథ్యం, భద్రత తదితర సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.తెలంగాణలో రహదారుల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల ప్రగతిని జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేసేలా సదస్సును నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కళ్యాణ్ నగర్‌లో కలుషిత తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

■ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు

■ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

బాలానగర్ నవంబర్ 03 (పీపుల్స్ న్యూస్)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలా నగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్‌లో గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కలుషిత తాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కలుషిత నీటి సరఫరాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి కలుషిత నీటి సమస్యకు గల కారణాలను పరిశీలించి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని, కలుషిత నీటి సరఫరా వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం సహాయ ఇంజనీరు వినయ్ కుమార్, కళ్యాణ్ నగర్ అధ్యక్షుడు చంద్రపాల్, యూసుఫ్, ప్రేమ్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందుల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.



మణికొండలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం

అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి: నీరుడు సర్వేష్ ముదిరాజ్



నవంబర్ 2 గండిపేట్: గండిపేట్ మండల్ రిపోర్టర్ శ్రీనివాస్: గండిపేట్ మండల్ రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీరుడు సర్వేష్ ముదిరాజ్ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రవీణ్ నాయక్, టిల్లు ముదిరాజ్, వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను వ్యతిరేకించిన బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు ఎక్కడిది?

■ అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ ఘాటు విమర్శలు

బాలానగర్ నవంబర్ 03 (పీపుల్స్ న్యూస్)

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కంటే మతపరమైన విభజన రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తోందని మదన్ మోహన్ ఆరోపించారు. హిందూ, ముస్లిం తదితర మతాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి, దేశ లౌకిక వాదానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, పేదరికం వంటి కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా మతపరమైన అంశాలను ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు.

ఓట్ల తొలగింపు, ఎన్నికల అక్రమాలపై సమాధానం చెప్పాలి

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో మార్పులు, ఓట్ల తొలగింపు, ఎన్నికల అక్రమాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న 'ఓట్ చోరీ' ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడుతున్న అమిత్ షా



ముందుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. 'లోక్‌తంత్ర బచావో' అని నినాదాలు చేయడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను ఆచరణలో కాపాడాలని, రాజ్యాంగ వ్యవస్థలకు అధికారంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు.

-- తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో చెప్పాలి.....

తెలంగాణలో అధికారంలోకి వస్తామని ప్రకటనలు చేయడం కంటే రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన సేవలేమిటో వివరించాలని మదన్ మోహన్ సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. గుజరాత్‌లోని సబర్మతి నది తరహాలో మూసీ నదిని సుందరీకరించేందుకు నిధులు కేటాయించాలని కోరినా కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన ఐఐఎం, జాతీయ మద్యవర్తిత్వ సంస్థ వంటి విద్యాసంస్థలు, కీలక సంస్థలను గుజరాత్‌కు తరలించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రను, ప్రజల పోరాట స్ఫూర్తిని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని బీజేపీ నాయకత్వం గుర్తుంచుకోవాలని మదన్ మోహన్ హితవు పలికారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్రానికి అందించిన నిధులు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించిన తర్వాతే అధికారంలోకి వస్తామనే ప్రకటనలు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పేర్కొన్నారు.

మృతి చెందిన వ్యకి కుటుంబనికి ఆర్థిక సాయం



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 02

హవేలీ ఘన్పూర్ గ్రామానికి చెందిన ఎర్ర ఆశయ్య అనారోగ్యతో మరణించారు వారి కుటుంబ పరిస్థితిని గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్,నరసింహులు,కుమార్,రాములు,బాల్‌రాజు, దేవయ్య, మైసమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాలెం దేవాలయం భూములకు డిజిటల్ సర్వే

బిజినేపల్లి నవంబర్ 2. బిజినాపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూములకు సోమవారం డిజిటల్ సర్వే నిర్వహించారు మండల సర్వే సిబ్బంది మధ్యాహ్నం లో చేపట్టిన ఈ సర్వేలో దేవస్థానానికి సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించారు భూములు సరిహద్దులు నిర్వహించారు దేవస్థానం భూముల వివరాలు భూముల వాస్తవ స్థితిగతులను పరిశీలించడంలో భాగంగా ఈ సర్వే చేపట్టినట్లు తెలిసింది భూములు అద్దులు స్పష్టంగా గుర్తించడం ద్వారా తలెత్తకుండా వివరించడంతో పాటు దేవస్థానం పరిరక్షణకు అవకాశం కలుగుతుంది ప్రభుత్వ రికార్డు వివరాలకు క్షేత్రస్థాయిలో ఉన్న భూములు పరిస్థితికి మధ్య విద్యాసాలు ఉంటే వాటిని గుర్తించిన కూడా డిజిటల్ సర్వే బాధపడనుంది దేవాలయ సంబంధించిన భూములు కాకుండా పరిరక్షణ భవిష్యత్ తరాలకు ఆలయాసులను భద్రపరచడం వంటి అంశాలను ఈ సర్వే సంబంధించిన భూములు అన్యాయపదం కాకుండా కాపాడడం వాటి హక్కును పరిశిక్షణం భద్రపరచడం వంటి అంశాల్లో కీలకంగా మారుతుంది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునురుద్దీన్ కాంగ్రెస్ నాయకులు గోవిందు రామకృష్ణ కొంగరి యాదగిరి కురుమయ్య నాగయ్య దశరథ శంకర బీరయ్య రామ కథలు పాల్గొన్నారు

అంతర్రాష్ట్ర గంజాయి దందాపై పీడీ యాక్ట్ ఉక్కుపాదం!

■ ఐదు కేసుల్లో నిందితుడైన అలవాటు గంజాయి వ్యాపారిపై నిర్బంధం

■ సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ కీలక చర్య

■ చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలింపు

సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)

అంతర్రాష్ట్ర స్థాయిలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న అలవాటు నేరస్థుడిపై సైబరాబాద్ పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. ప్రజారోగ్యం, ప్రజా శాంతికి విఘాతం కలిగించే మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఈ చర్యలు తీసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన సచిన్ గంగారాం మరుతి చవాన్‌ను 'డ్రగ్ అఫెండర్'గా గుర్తించి నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు.

అంతర్రాష్ట్ర గంజాయి దందాలో కీలక నిందితుడు

మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాకు చెందిన సచిన్ చవాన్ సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో గంజాయి అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు పోలీసుల వెల్లడించారు.



ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భారీ మొత్తంలో గంజాయిని సేకరించి వివిధ ప్రాంతాలకు తరలిస్తూ, తన అనుచరులు, వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.2020 నుంచి 2026 మధ్య నిందితుడిపై మొత్తం ఐదు గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. వీటిలో తెలంగాణలో మూడు, మహారాష్ట్రలో ఒకటి, కర్ణాటకలో ఒక కేసు ఉన్నాయి. పలు రాష్ట్రాల్లో అతడి అక్రమ కార్యకలాపాలు కొనసాగినట్లు ఈ కేసులు సూచిస్తున్నాయని పోలీసులు తెలిపారు.

రాష్ట్రాల మధ్య విస్తరించిన నెట్‌వర్క్

గంజాయి సేకరణ, రవాణా, పంపిణీ కోసం నిందితుడు తన అనుచరులతో కలిసి అంతర్రాష్ట్ర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఈ నెట్‌వర్క్ కార్యకలాపాలు విస్తరించినట్లు పేర్కొన్నారు.
పదేపదే మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడటం, ప్రజారోగ్యానికి ముప్పు కలిగించడం, ప్రజా శాంతికి భంగం వాటిల్లే పరిస్థితులు సృష్టించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

చెర్లపల్లి జైలుకు తరలింపు

పీడీ యాక్ట్ ఉత్తర్వుల మేరకు నిందితుడు సచిన్ గంగారాం మరుతి చవాన్‌ను పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధి ద్వారా మెదక్ జిల్లాలోని చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.నిందితుడి వివరాలు: సచిన్ గంగారాం మరుతి చవాన్, తండ్రి స్వర్గీయ గంగారాం మరుతి చవాన్, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి గంజాయి అక్రమ వ్యాపారం, నివాసం సోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర.

ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 2 (): జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేసి, నిర్దేశితలక్ష్యాలను వందశాతం సాధించాలని అదనపు కలెక్టర్ యువరాజ్‌మర్మాట్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయామున్సిపాలిటీల కమిషనర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తో ఆస్తిపన్నువసూళ్ల పురోగతిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది క్షేత్రస్థాయిలో వార్డులవారీగా పర్యటించి వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. దీర్ఘకాలిక బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బకాయిదారులను గుర్తించి ప్రత్యేకడ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలి పారు. పట్టణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగ కుండా సీడీఎంఎ పోర్టల్, డిజిటల్ మాధ్యమాల ద్వారా సులభంగా పన్నులు చెల్లించేలా అవగాహన కలిగుర్తించి ప్రత్యేకడ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలి పారు. ంచాలని తెలిపారు. పన్ను వసూళ్లలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలుగుర్తించి ప్రత్యేకడ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలి పారు. తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు అంజయ్య, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాధునిక సాంకేతిక పరికరాలతో భూ రీ సర్వే

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 02 సోమవారం కలెక్టర్ భూ రీ సర్వే పరికరాలను భూ సర్వే ఏ డి కిషన్, సంబధిత శాఖా ఉద్యోగులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రీ సర్వే లో పకడ్బందీగా సర్వే నిర్వహించలని, సమయ భావాన్ని తగ్గించి, పారదర్శకమైన భూ సర్వే కోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలు ఉపయోగపడతాయన్నారు

మృతి చెందిన వ్యకి కుటుంబనికి ఆర్థిక సాయం



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 02
హవేలీ ఘన్పూర్ గ్రామానికి చెందిన ఎర్ర ఆశయ్య అనారోగ్యతో మరణించారు వారి కుటుంబ పరిస్థితిని గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్,నరసింహులు,కుమార్,రాములు,బాల్రాజు, దేవయ్య, మైసమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాలెం దేవాలయం భూములకు డిజిటల్ సర్వే

బిజినేపల్లి నవంబర్ 2. బిజినాపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూములకు సోమవారం డిజిటల్ సర్వే నిర్వహించారు మండల సర్వే సిబ్బంది మధ్యాహ్నం లో చేపట్టిన ఈ సర్వేలో దేవస్థానానికి సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించారు భూములు సరిహద్దులు నిర్వహించారు దేవస్థానం భూముల వివరాలు భూముల వాస్తవ స్థితిగతులను పరిశీలించడంలో భాగంగా ఈ సర్వే చేపట్టినట్లు తెలిసింది భూములు అద్దులు స్పష్టంగా గుర్తించడం ద్వారా తలెత్తకుండా వివరించడంతో పాటు దేవస్థానం పరిరక్షణకు అవకాశం కలుగుతుంది ప్రభుత్వ రికార్డు వివరాలకు క్షేత్రస్థాయిలో ఉన్న భూములు పరిస్థితికి మధ్య విద్యాసాలు ఉంటే వాటిని గుర్తించిన కూడా డిజిటల్ సర్వే బాధపడనుంది దేవాలయ సంబంధించిన భూములు కాకుండా పరిరక్షణ భవిష్యత్ తరాలకు ఆలయాసులను భద్రపరచడం వంటి అంశాలను ఈ సర్వే సంబంధించిన భూములు అన్యాయపదం కాకుండా కాపాడడం వాటి హక్కును పరిశిక్షణం భద్రపరచడం వంటి అంశాల్లో కీలకంగా మారుతుంది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునురుద్దీన్ కాంగ్రెస్ నాయకులు గోవిందు రామకృష్ణ కొంగరి యాదగిరి కురుమయ్య నాగయ్య దశరథ శంకర బీరయ్య రామ కథలు పాల్గొన్నారు

అత్యాధునిక సాంకేతిక పరికరాలతో భూ రీ సర్వే

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 02 సోమవారం కలెక్టర్ భూ రీ సర్వే పరికరాలను భూ సర్వే ఏ డి కిషన్, సంబధిత శాఖా ఉద్యోగులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రీ సర్వే లో పకడ్బందీగా సర్వే నిర్వహించలని, సమయ భావాన్ని తగ్గించి, పారదర్శకమైన భూ సర్వే కోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలు ఉపయోగపడతాయన్నారు

ఇదెక్కడి విడ్డూరం - వంట మనుషులు లేరని హాస్టల్‌కి రాకండని ఆదేశాలు!

మెదక్:



దసరా సెలవులకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు ఇప్పటివరకు పాఠశాలకు రాలేదు. గత కొంతకాలంగా పాఠశాలలో వంట వాళ్ల సమస్య నెలకొంది. ఎంత మంది వంట వాళ్లని మాట్లాడిన, అక్కడ జీతం తక్కువ ఉండటం వల్ల పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఓ వైపు పనివాళ్లు లేరు, మరోవైపు చదువుకు ఆటంకం కలుగుతోంది.వివరాలు ఇలమెదక్ జిల్లాలో తెల్లపూర్ ఉస్మాన్ నగర్ కస్తూర్బా విద్యాలయానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తించి ఉంది. పది, ఇంటర్? వార్షిక ఫలితాల్లో ఏటా 100 శాతం ఫలితాల సాధిస్తోంది. అయితే ఇక్కడ వంట వాళ్లు లేరనే కారణంతో దసరా సెలవుల తర్వాత పాఠశాల తెరుచుకోలేదు. పది, ఇంటర్? పరీక్షలు సమీపిస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. అయితే ఆ పాఠశాలలో వంట చేసేందుకు నలుగురు సిబ్బంది కావాలి. వారికి ఒక్కొక్కరికి రూ.9,975 మాత్రమే ఇస్తారు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచన

తెల్లపూర్, ఉస్మాన్‌నగర్ వంటి ప్రాంతాల్లో అంత తక్కువ జీతానికి ఎవరూ పనిలోకి రావడం లేదు. విద్య సంవత్సరం మొదటి నుంచే సమస్య ఉన్నప్పటికీ ఎలాగోలా దసరా సెలవుల ముందు వరకు నెట్టుకొచ్చారు. అప్పటివరకు పనిచేసిన వారు సైతం సెలవుల అనంతరం పని మానేశారు. దీంతో పాఠశాలకు రావొద్దని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రస్తుతం వంటవారి కోసం ప్రయత్నాలు

ఈ పాఠశాలలో వంట పని కోసం నియమితులైన ఓ హెల్పర్‌ను సంగారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగానికి చెందిన ఓ అధికారి ఇంట్లో పనికి పెట్టుకున్నట్లు సమాచారం. కానీ వేతనాన్ని మాత్రం కస్తూర్బా అకౌంట్ నుంచే ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసి రిలీవ్ ఆర్డర్ ఇచ్చినా అమలు కావడం లేదు. రామచంద్రాపురం ఎంఈవో భాస్కర్? ఈనాడు-ఈటీవీ భారత్ తో మాట్లాడుతూ ఓ గుత్తేదారు ద్వారా వంటవారి కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఒకటి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కారిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, తాగునీరు, విద్య వంటివే కీలకం. కానీ ఈ పాఠశాలలో మాత్రం వండిపెట్టేందుకు పని వాళ్లు అందుబాటులో లేకపోవడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది.

పోలీసు సంక్షేమానికి మౌలిక వసతులే బలం!

- నూతన క్వార్టర్స్, ఆధునిక గ్యాస్ గోదాం ప్రారంభం
- పోలీసు సిబ్బంది సమర్థత పెంపునకు నాణ్యమైన సౌకర్యాలు కీలకం: డీజీ మహేశ్ భగవత్
- అమరవీరుల సంస్మరణ వారోత్సవ వ్యాసరచన విజేతలకు బహుమతులు













హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)
పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు ఆధునిక మౌలిక వసతులు అత్యంత కీలకమని డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్ స్పష్టం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ నాణ్యమైన నివాస, కార్యాలయ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు.యూసుఫ్‌గూడలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు (టీజీఎస్పీ) మొదటి బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన అసిస్టెంట్ కమాండెంట్ క్వార్టర్స్, ఆధునికీకరించిన గ్యాస్ గోదాంను సోమవారం డీజీ మహేశ్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లో కల్పించిన వివిధ మౌలిక వసతులు, భవనాల వివరాలను టీజీఎస్పీ బెటాలియన్ల అదనపు డీజీ సంజయ్‌కుమార్ జైన్ వివరించారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మహేశ్ భగవత్ బహుమతులు అందజేశారు. విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో పోలీసు శాఖ పట్ల అవగాహన, దేశభక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ల డీఐజీ మురళీకృష్ణ, మొదటి బెటాలియన్ కమాండెంట్ కె.వీరయ్య, ఎనిమిదో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, అదనపు కమాండెంట్ కె.పి.శరత్‌కుమార్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



1,435 మంది పోలీసులకు పదోన్నతి శిక్షణ ప్రారంభం

- మూడు పోలీసు శిక్షణ కళాశాలల్లో తరగతులు షురూ
- విధి నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల పెంపునకు ప్రత్యేక శిక్షణ

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)







తెలంగాణ పోలీసు శాఖలో పదోన్నతులు పొందనున్న 1,435 మంది సిబ్బందికి ముందస్తు శిక్షణ సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని మూడు పోలీసు శిక్షణ కళాశాలల్లో (పీటీసీ) సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలకు చెందిన సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభించారు. వీరిలో 899 మంది సివిల్ విభాగానికి, 536 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి చెందినవారు ఉన్నారు.

సివిల్ విభాగంలో పదోన్నతి శిక్షణ

మేడ్చల్ పోలీసు శిక్షణ కళాశాలలో 586 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందేందుకు శిక్షణ ప్రారంభమైంది. కరీంనగర్ పీటీసీలో 313 మంది హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి శిక్షణ అందిస్తున్నారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో..

వరంగల్ పీటీసీలో 302 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా, 176 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఆర్ఎస్సైలుగా పదోన్నతి శిక్షణ ప్రారంభించారు. కరీంనగర్ పీటీసీలో మరో 58 మంది ఏఆర్ఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కోసం శిక్షణ ఇస్తున్నారు.

అధికారుల సమక్షంలో శిక్షణ ప్రారంభం.

మేడ్చల్ పీటీసీలో నిర్వహించిన కార్యక్రమానికి సాంకేతిక సేవలు, శిక్షణ విభాగం అదనపు డీజీపీ డాక్టర్ ఆకున్ సబర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసు కమిషనర్ గౌష్ ఆలం, వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎన్.శ్వేత పాల్గొన్నారు.
ఉన్నత హోదాల్లో బాధ్యతలు చేపట్టనున్న పోలీసు సిబ్బందికి వృత్తిపరమైన పరిజ్ఞానం, విధి నిర్వహణలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే శిక్షణ ప్రధాన లక్ష్యమని అధికారులు వెల్లడించారు. పదోన్నతి అనంతరం మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా సిబ్బందిని తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం

●పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి: ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు

●కోమండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం





శేర్లింగంపల్లి : నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల అందరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు సమయం సమీపిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కోమండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వేమన రెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పట్టభద్రుల ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులు, వేమన రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ముమ్మర కార్యాచరణ

●అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

●పట్టభద్రుల మద్దతు బీఆర్ఎస్‌కే: ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు

●డివిజన్‌కు 3 వేల నుంచి 4 వేల ఓట్ల నమోదు లక్ష్యం: మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి





శేరిలింగంపల్లి : నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మర కార్యాచరణ చేపట్టారు. ఓటరు నమోదు ప్రక్రియకు సమయం తక్కువగా ఉన్నందున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు సూచించారు.ఉమ్మడి చందానగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శాంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో డివిజన్ ముఖ్య నాయకులతో ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్ర ులందరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో 3 వేల నుంచి 4 వేల మంది పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. పట్టభద్రులను బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షించి, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి మద్దతు లభించేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకుడు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉమ్మడి చందానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచమళ్ళ జగన్ మోహన్





రాజేంద్రనగర్,, ఇందిరాగాంధీ సేవలు చరిత్రలో చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు జగన్ మోహన్ అన్నారు .శనివారం ఢిల్లీ లోని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శక్తి స్థల్ వద్ద భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా జగన్ మోహన్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా ఇందిరా గాంధీ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఐకమత్యంతో, క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.

అందుబాటులో వరి విత్తనాలు

బిజినపల్లి నవంబర్ 2 మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీఈ కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మహేంద్ర 606 సన్న రకం యాసాంగి సీజన్తో పాటు నీటి కొరత ఉన్న సమయంలో ఆలయాసంగా నాట్లు వేసే పరిస్థితిలో సాగు చేయడానికి ఎంతో అనుకూలమైన రకమని తెలిపారు ఇది వంద రోజుల నుండి 110 రోజులు వంటకాల పరిమితి ఉంటుందన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విగ్రహించాలి. అదనపు కలెక్టర్ చెన్నయ్య

బిజినేపల్లి నవంబర్ 2 జిల్లాల్లో బియ్యం కొనుగోలు చేసి వినియోగదారులపై అదనపు భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలకే బియ్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ చెన్నయ్య ఒక ప్రకటనలు ఆదేశించారు ప్రభుత్వ నిబంధన ఉల్లంఘించి నిర్ణీత ధరల కంటే అధికంగా బియ్య విగ్రహిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రాష్ట్ర పౌరసరపారాల శాఖ కమిషన్ రాష్ట్ర రైస్ మిల్లర్ సంగాల ప్రతినిధుల మధ్య నిర్వహించిన సమావేశంలో వివిధ రకాల బియ్యం విగ్రహాలకు సంబంధించి గరిష్ట ధరలను ఖరారు చేసినట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తెలంగాణ డిపిటి బియ్యం కిలో 66 సోనా బియ్యం కిలో 79కి మించి వికించరాదని స్పష్టం చేశారు రైస్ మిల్లర్లు టెండర్లు హోల్సేల్ డిపో నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు నిర్నిత ధర్లకంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తనకిలో గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై నిబంధన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన బియ్యం నాణ్యమైన ధరలకు అందుబాటులో ఉండేలా పౌరులందరూ జిల్లా యంత్రాంగాన్ని ప్రభుత్వా న్ని సహకరించాలని కోరారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

బిజినాపల్లి నవంబర్ 2 బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కరూర్లో ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు భూసయ సోమవారం మండల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు రైతులు పెట్టుబడులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే వర్ష భావంతో పాటు కరెంటు కష్టాలతో పంటలు పూర్తి ఎండిపోయి అప్పుల ఊబిలో కొట్టుమిట్టాలాడా ఉన్నారని అన్నారు రైతు సాగుచేసిన పంటలకు ఎకరాకు 25000 చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని చెప్పారు బిజినాపల్లి మండలాన్ని ప్రభుత్వం కరువు ప్రకటించింది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

బిజినాపల్లి నవంబర్ 2 కరువు ప్రభావం వల్ల మండలంలో వర్షపాత పరిస్థితి నెలగొన్న తరుణంలో ప్రభుత్వం బిజినాపల్లి మండలాన్ని కరువు మండలాలుగా పరకరం ప్రకటించి ఇచ్చినప్పటికీ తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని బిజినాపల్లి మండల కమిటీ డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది వ్యవసాయ కూలీలకు స్థానికంగా పనులు కల్పించి వలసలను నివారించాలని సమావేశంలో తీర్మానం చేశారు ఇంత పంటలు వేసుకోవడానికి సబ్సిడీపై లేదా ఉచితంగా విత్తనాలు సరఫరా చేసి రైతులను అందుకోవాలని సమావేశం క్రమంగా ఇతర ప్రాంతాలకు గిట్టువేషన్లో పై వెళ్లిన ఉపాధ్యాయులను తక్షణమే వెనక్కి పిలిపించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పెద్ద పిల్లలకు మెరుగైన విద్యా అందించాలని అలాగే పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద నిండు మనసులు చేయాలని భూమిలేని నిరుపేద కూలీలకు ఇంద్రమ్మ ఆత్మీయ పన్నెండు వేల పక్షాన చెల్లించాలని తీర్మానం చేశారు శివశంకర్ వెంకటయ్య ఉన్నారు

డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించాను.



వరంగల్ :రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారుల పనులు, హోమ్ రోడ్లు, ఉస్మానియా, నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించాను.ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించాను.అలాగే ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో ప్రతిష్టాత్మకంగా జరగనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (×=ఙ) సదస్సు ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష చేపట్టాను. కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సును తెలంగాణ అభివృద్ధి, మౌలిక వసతులు, పెట్టుబడుల అవకాశాలను చాటేలా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశాను.ప్రత్యేక తెలంగాణ పెవిలియన్ ఏర్పాటుతో పాటు, డిసెంబర్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు దీన్ని ఒక వేదికగా మలచి, రాష్ట్ర సమగ్ర ప్రగతికి బాటలు వేసేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశాను.

జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం

మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 02

మెదక్ జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 3వ తేదీ న విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు, గృహావసర విద్యుత్తు వినియోగదారులకు ధీర్ఘకాలికంగా విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉన్నా, మీటర్లు, అధిక బిల్లులు వచ్చినా, రైతులకు ట్రాన్స్ఫార్మర్లకు కానీ, విద్యుత్తు వైర్లకు సంబంధించి తదితర సమస్యలను నేరుగా జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్ డివిజనల్ ఆఫీసు, మెదక్, తూప్రాన్ డివిజనల్ ఆఫీసు, మెదక్ జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయాల్లో ఈనెల 3న 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వినియోగదారుల దినోత్సవ కార్యక్రమానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు.దీంతో పాటు విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా మెదక్ జిల్లాలోని ఆయా సబ్ డివిజనల్, డివిజనల్, జిల్లా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.మెదక్ జిల్లాకు సంబంధించి విద్యుత్తు వినియోగదారులు, రైతులు ఈనెల 3వ తేదీ సోమవారం నిర్వహించే వినియోగదారుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ నారాయణ నాయక్ కోరారు.

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక మంత్రి రైతాంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారుఏలిలో వస్తుందని వాతావరణ శాఖ కావచ్చు అంతర్జాతీయ సంస్థలు ముందుగానే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం వహించిందిపంట ఎండిపోయిన ప్రతి ఎకరాకు 20వేల కష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తున్నాంకాంగ్రెస్ నాయకులు కర్ణాటక టూర్ వెళ్లి నాలుగు టిఎంసిలు, ఐదు టీఎంసీలు .. టీఎంసీలు ఎక్కడో నీళ్లు ఎక్కడో ఆ నాయకులు కన్నా తెలుసో లేదోకరువు మండలంగా ప్రకటించి చేతులు దులుపుకోవడం కాకుండా రైతు ,కూలీలు కౌలు రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాంఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 4న కరువు పీడిత ప్రాంతాలను పరిశీలించడానికి సిపిఐ రాష్ట్ర బృందం రాక జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ వెల్లడి

నాగర్ కర్నూల్ : రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర కరువు ప్రాంతాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కరువు పరిశీలన బృందం ఈనెల నాలుగో తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ నేడిక్కడ వెల్లడించారు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం 13 జిల్లాలనే కరువు జిల్లాలుగా ప్రకటించినది కానీ జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి విశాలపై ఒత్తిడి తీసుకొచ్చి కరువు పీడిత ప్రాంతాలలో ప్రత్యేక ప్యాకేజీల ద్వారా ఆదుకునేలా కార్యక్రమాల రూపొందించుకోవడానికి ఈ కరువు పరిశీలన బృందం పర్యటన ఉందని ఫయాజ్ తెలిపారు జిల్లాలో పెద్ద ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించుకొని ప్రభుత్వాల తీరు వల్ల నేడు జిల్లా కరువు కౌగిలిలో నలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కరువు పరిశీలన బృందంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఇతర సిపిఐ రాష్ట్ర నాయకులు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజా సంఘాల జిల్లా నాయకులు జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సభ్యులందరూ పాల్గొంటారని ఫయాజ్ వివరించారు
విప్లవ అభినందనలతో ఎస్ ఎండి ఫయాజ్ సిపిఐ జిల్లా కార్యదర్శి

ఇందిరమ్మ ఇండ్లపై సర్పంచులకు అధికారులు ఇవ్వాలి



బిజినాపల్లి నవంబర్ 2 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు సమస్యల పరిష్కారంలో సర్పంచులకు ఎలాంటి అధికారాలు లేవని కేవలం కమిటీ సభ్యులే పితానం చెల్లాయిస్తున్నారు బిజినేపల్లి సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో సర్పంచులకు ఇందిరమ్మ ఇండ్లపై అధికారులు కల్పించాలని ఎంపీడీవో కథలప్పకు వినతి పత్రం సమర్పించారు తాము గెలిచే 11 నెలలు అవుతున్న అధికారులు ఇవ్వలేదని పేర్కొన్నారు


వైభవంగా స్వామివారి అభిషేక వేడుక

బిజినాపల్లి నవంబర్ 2 మంగనూరు శివాలయంలో సోమవారం శ్రీ భ్రమరంభ సామెత మల్లికార్జున స్వామివారికి ఈ భక్తి శ్రద్ధాలతో అభిషేక మహోత్సవం నిర్మించిన నిర్వహించాలి ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు స్వామివారికి పాలాభిషేకం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి మధ్యాహ్నం శివాలయంలో వద్ద పల్లకి సేన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు అందజేశారు నిర్వాహకులు మల్లికార్జున్ కమ్మరి కురుమయ్య పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ జిల్లా వాసులు జాగ్రత్త

నాగర్ కర్నూల్/బిజినాపల్లి 2 మురసు తుఫాను ప్రభావంతో నాగర్ కర్నూల్ జిల్లాలో నవంబర్ 23 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ ఏమంత కేశవ్ పాటలు తెలిపారు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు ప్రజలు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.

బిజినేపల్లి దూడల ఆరోగ్య పరిరక్షణ దేయం.



బిజినేపల్లి : జీవిత బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రధానిగా పశువైద్య కేంద్రంలో ఉచితంగా నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి జీవిత తెలిపారు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో దూడలకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు బిజినేపల్లి గ్రామానికి చెందిన పాడి రైతులు ఈ ఉచిత నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

రైతు సంక్షేమమే మోదీ లక్ష్యం

బిజినాపల్లి నవంబర్ 2 రైతు సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు రైతు అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు పి యం కిషన్ ఇప్పటివరకు ఈ 24 విడతలుగా 4.47 లక్షల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారని ఎరువులు సబ్సిడీ కోసం కేంద్ర రూపాయలు 12 లక్షలు కోట్ల వేచి వేచి చూస్తుందని తెలంగాణలో సుమారు 40 లక్షల మందిని కిషన్ క్రెడిట్ కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా రూపాలు 50 వేల కోట్లు రుణాలు అందించిందని పేర్కొన్నారు

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ.. నిందితుడు అరెస్ట్!

- క్రికెట్ బెట్టింగ్ అప్పులే చోరీకి కారణమా?
- 17.160 గ్రాముల బంగారు గొలుసు, ద్విచక్ర వాహనం స్వాధీనం
- రూ.3.50 లక్షల విలువైన సొత్తు రికవరీ



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)
వృద్ధురాలిని మాటలతో నమ్మించి ఆమె మెడలోని బంగారు గొలుసును తెంచుకుని ద్విచక్ర వాహనంపై పరారైన చైన్ స్నాచర్ను చార్మినార్ జోన్ టాస్క్ఫోర్స్, సైదాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 17.160 గ్రాముల బంగారు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన హోండా షైన్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

క్రికెట్ బెట్టింగ్ అప్పుల కోసం చోరీకి పథకం!
పోలీసుల వివరాల ప్రకారం.. మహ్మద్ గౌస్ పాషా అలియాస్ గౌస్ (34) బాలాపూర్, కొత్తపేట ప్రాంతానికి చెందినవాడు. అంబర్పేటలోని గోల్నాక అలీ కేఫ్ ఎక్స్రోడ్డులో డీమార్ట్ సమీపంలో బైక్ మెకానిక్గా పనిచేస్తున్నాడు. చెడు అలవాట్లతో పాటు క్రికెట్ బెట్టింగ్లకు అలవాటు పడిన నిందితుడు భారీగా నష్టపోయి అప్పులపాలయ్యాడు. అప్పులు తీర్చాలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి పెరగడంతో దొంగతనాల ద్వారా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

మిక్సీ షాపు యజమాని పిలుస్తున్నాడంటూ నమ్మించి..
ఈ క్రమంలో అక్టోబర్ 26న తన మెకానిక్ షాపుకు వచ్చిన ఓ కస్టమర్కు చెందిన హోండా షైన్ ద్విచక్ర వాహనాన్ని తీసుకుని చోరీకి అనువైన అవకాశం కోసం అంబర్పేట, దాబీర్పురా ప్రాంతాల్లో తిరిగాడు. అక్కడ అవకాశం దొరక్కపోవడంతో సైదాబాద్ వైపు వెళ్లాడు. గడ్డిఅన్నారం రోడ్డులోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఓ వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును గమనించాడు.ఆమెను వెంబడించిన నిందితుడు.. మిక్సీ రిపేర్ షాపు యజమాని మిమ్మల్ని పిలుస్తున్నాడంటూ నమ్మించాడు. ఆమె ఆగిన వెంటనే మెడలోని బంగారు గొలుసును ఒక్కసారిగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. దొంగిలించిన గొలుసును తన మెకానిక్ షాపులో దాచిపెట్టి, తర్వాత విక్రయించాలని భావించినట్లు పోలీసులు తెలిపారు.

సాంకేతిక ఆధారాలతో పట్టివేత.
ఈ ఘటనపై సైదాబాద్ పోలీస్స్టేషన్లో క్రైమ్ నంబర్ 377/2026, బీఎన్ఎస్ సెక్షన్ 304(2) కింద అక్టోబర్ 26న కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నవంబర్ 1న సైదాబాద్లోని ఎస్బీఐ కాలనీ వద్ద నిందితుడు మహ్మద్ గౌస్ పాషాను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు గొలుసు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు బృందం.
చార్మినార్ జోన్ టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ సి. యాదేందర్, సైదాబాద్ ఎస్హెచ్ఓ బి. చంద్ర మోహన్, టాస్క్ఫోర్స్ ఎస్ఐలు కె. రామారావు, ఎం. మహేష్, కె. శివకుమార్, సైదాబాద్ ఎస్ఐ పి. వెంకటేశ్వర్లు, టాస్క్ఫోర్స్ కానిస్టేబుల్ కె. మురళి, ఇరు విభాగాల సిబ్బంది ఈ కేసు ఛేదనలో పాల్గొన్నారు. పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిందితుడిని అరెస్టు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

బాణసంచా దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!

- వ్యాపారులకు సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి హెచ్చరిక
- అగ్నిమాపక పరికరాలు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరి
- బాణసంచా వ్యాపారులతో పోలీసుల సమన్వయ సమావేశం





హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)
బాణసంచా విక్రయాల్లో భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి హెచ్చరించారు. ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రతకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.దీపావళి నేపథ్యంలో బాణసంచా విక్రయాల నిర్వహణ, అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై సోమవారం అంబర్పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో తాత్కాలిక, శాశ్వత బాణసంచా దుకాణదారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రక్షిత కృష్ణమూర్తి అధ్యక్షత వహించి వ్యాపారులకు పలు భద్రతా సూచనలు చేశారు.

అనుమతులు లేకుండా విక్రయాలు వద్దు.
తాత్కాలిక, శాశ్వత బాణసంచా దుకాణాల నిర్వాహకులు సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని డీసీపీ సూచించారు. అనుమతులకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.
ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచు కోవాలని, బాణసంచా నిల్వ సామర్థ్య పరిమితులను అతిక్రమి ంచకూడదని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సురక్షిత వాతావరణంలోనే బాణసంచా విక్రయాలు జరగాలని, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ప్రజల భద్రతే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, తాత్కాలిక, శాశ్వత బాణసంచా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి.

వనపర్తి, బ్యూరో నవంబర్ 2
ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పాటు వేగవంతమైన చర్యలు తప్పనిసరని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 మంది ఫిర్యాదుదారుల నుంచి ఆమె నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా, చట్టపరిధిలో పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని స్పష్టం చేశారు.ప్రజావాణి ఉద్దేశం ప్రజల సమస్యలను వినడమే కాకుండా, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమేనని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు .ఎస్పీ తక్షణ స్పందనపై ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల వివరాలు:
- భార్యాభర్తల వివాదాలు -- 2
- భూ వివాదాలు -- 4
- పరస్పర గొడవలు -- 9

మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.



సంపాదకీయం



డిజిటల్ బ్యాంకింగ్‌కు సైబర్ ముప్పు!

• ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం చోరీ.. ఎస్‌బీఐ డేటా డార్క్‌వెబ్‌లో ప్రత్యక్షం • 3.75 లక్షల రికార్డుల పరిశీలనలో 3,897 రికార్డుల్లో వ్యక్తిగత వివరాలు.. బ్యాంకుల భద్రతపై పెరుగుతున్న ప్రశ్నలు

దేశంలో డిజిటల్ బ్యాంకింగ్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు, వ్యక్తిగత సమాచార చోరీలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బ్యాంకింగ్ సేవలను సులభతరం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ, ఖాతాదారుల సమాచార భద్రత మాత్రం సవాలుగా మారుతోంది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం డార్క్‌వెబ్‌లో బయటపడినట్లు వెలుగులోకి రావడం కలకలం రేపింది. సుమారు 3.75 లక్షల రికార్డులను పరిశీలించగా, వాటిలో 3,897 రికార్డుల్లో వ్యక్తులను గుర్తించగలిగే సమాచారం ఉన్నట్లు వెల్లడైంది. ఇందులో ఖాతాదారుల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీలు, ఈ-మెయిల్ చిరునామాలు, కస్టమర్ ఐడీలు, రుణ దరఖాస్తులకు సంబంధించిన వివరాలు ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు ఖాతాల్లోని నగదు సురక్షితంగానే ఉందని, ప్రధాన బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ వ్యక్తిగత సమాచారం బయటపడటం భవిష్యత్తులో సైబర్ నేరగాళ్లకు అవకాశంగా మారే ప్రమాదం ఉంది. ఈ వివరాలను ఉపయోగించి ఖాతాదారులకు ఫోన్ చేసి బ్యాంకు అధికారులమంటూ నమ్మించడం, నకిలీ సందేశాలు పంపడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు సేకరించడం వంటి మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా రుణాలు తీసుకున్నవారు, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అసలు ఈ సమాచారం ఎక్కడి నుంచి బయటపడింది? బ్యాంకు అంతర్గత వ్యవస్థల్లో భద్రతా లోపాలు ఉన్నాయా? మూడో పక్ష సంస్థల ప్రమేయం ఉందా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి. డిజిటల్ బ్యాంకింగ్ విస్తరణతో పాటు సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారు. కేవైసీ నవీకరణ పేరుతో నకిలీ లింకులు పంపడం, ఖాతా నిలిపివేస్తామంటూ బెదిరించడం, బహుమతులు వచ్చాయంటూ మభ్యపెట్టడం, బ్యాంకు సిబ్బందిగా పరిచయం చేసుకుని రహస్య వివరాలు అడగడం వంటి మోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు తమ సమాచార భద్రతా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాలి. ఖాతాదారుల వివరాలను భద్రపరిచే సాంకేతిక వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతోపాటు సమాచార చోరీలకు కారణాలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రిజర్వ్ బ్యాంక్ కూడా బ్యాంకింగ్ రంగంలో సైబర్ భద్రతా ప్రమాణాల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. మరోవైపు బ్యాంకుల్లో సిబ్బంది కొరత, తాత్కాలిక నియామకాలు, పనిభారం వంటి అంశాలు కూడా సమాచార భద్రతపై ప్రభావం చూపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉద్యోగులకు ఆధునిక సైబర్ భద్రతపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఖాతాదారులు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. బ్యాంకు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ ద్వారా ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లను అడగరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అపరిచితుల నుంచి వచ్చే సందేశాల్లోని లింకులను తెరవకూడదు. అనుమానాస్పద యాప్‌లను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఖాతాలో అనుమానాస్పద లావాదేవీ గుర్తించిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి. డిజిటల్ బ్యాంకింగ్ వల్ల సమయం, శ్రమ ఆదా అవుతున్నప్పటికీ సమాచార భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు, ఆర్థిక లావాదేవీలకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉంది. పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్ఠమైన భద్రతా వ్యవస్థలు అమలైనప్పుడే ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్‌పై విశ్వాసం పెరుగుతుంది. ప్రజల సొమ్ముతో పాటు వారి వ్యక్తిగత సమాచారాన్ని కాపాడటం బ్యాంకింగ్ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన బాధ్యతగా గుర్తించాలి.



టెక్ రంగంలో ఉద్యోగ సంక్షోభం!

ఏఐ రాకతో మారుతున్న పరిస్థితులు.. యువత భవిష్యత్తుపై ఆందోళన ఉద్యోగాల కోతలు, కొత్త నియామకాల్లో మందగమనం.. నైపుణ్యాలున్న వారికే అవకాశాలు



టెక్నాలజీ రంగంలో ఉద్యోగాల కోతలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించిన ఐటీ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఆటోమేషన్ ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల అవసరం తగ్గుతుండగా, ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తున్నాయి. అధ్యయన సంస్థల అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 300 నుంచి 450 మంది వరకు ఉద్యోగాలు కోల్పోతున్నారు.ఇటీవల మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా 60 వేల మంది ఉద్యోగులకు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. వీరిలో భారతదేశానికి చెందిన సుమారు 23 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. అంతకుముందు ఒరాకిల్ సంస్థ భారత్‌లో 12 వేల మంది ఉద్యోగులను తొలగించడం కలకలం రేపింది. అమెజాన్, ఫేస్‌బుక్, ఈబే, నెట్‌ఫ్లిక్స్, సేల్స్‌ఫోర్స్ వంటి ప్రముఖ సంస్థలు కూడా ఉద్యోగాల కోతల దిశగా చర్యలు చేపట్టాయి. 2023లో సుమారు 2.65 లక్షల మంది టెక్ ఉద్యోగాలు కోల్పోగా, ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే ఆరు నెలల్లో మరిన్ని ఉద్యోగాల కోతలు ఉండవచ్చన్న అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. **ఏఐతో మారుతున్న ఉద్యోగాల స్వరూపం** కంపెనీలు తమ వ్యయాలను తగ్గించుకోవడంతో పాటు భవిష్యత్తులో సాంకేతిక మార్పులకు అనుగుణంగా సంస్థల నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నాయి. ముఖ్యంగా ఏఐ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. సాధారణ కోడింగ్, డేటా ఎంట్రీ, బ్యాంకింగ్ కార్యాలయ పనులు వంటి కార్యకలాపాలను ఆటోమేషన్ ద్వారా నిర్వహించే అవకాశం పెరుగుతోంది. దీంతో గతంలో ఎక్కువ మంది ఉద్యోగులు అవసరమైన పనులకు ఇప్పుడు తక్కువ మంది సిబ్బందితోనే నిర్వహణ సాధ్యమవుతోంది. ఫలితంగా పాత ఉద్యోగ విధానాలకు డిమాండ్ తగ్గుతూ, కొత్త సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన వారికి ప్రాధాన్యత పెరుగుతోంది. **భారత ఐటీ రంగంపైనా ప్రభావం**భారతదేశంలో లక్షలాది మంది యువత ఐటీ, సాఫ్ట్‌వేర్, బీపీఓ, డేటా అనలిటిక్స్, డిజిటల్ సేవల రంగాలపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితులు ఈ రంగంలోని ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ వంటి ప్రముఖ భారతీయ ఐటీ సంస్థలు ఇప్పటివరకు భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపులకు దిగకపోయినా, కొత్త నియామకాల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. జూలై నుంచి సెప్టెంబర్ మధ్య త్రైమాసికంలో నియామకాలు గణనీయంగా పెరగకపోవడం గమనార్హం.మరోవైపు స్టాండర్డ్ చార్టర్డ్, హెచ్‌ఎస్‌బీసీ, బార్క్లేస్ వంటి అంతర్జాతీయ బ్యాంకులు కూడా రాబోయే సంవత్సరాల్లో కార్యాలయ ఉద్యోగాల సంఖ్యను తగ్గించుకునే ప్రణాళికలను ప్రకటించాయి. దీంతో బ్యాంకింగ్, ఐటీ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో భవిష్యత్తుపై ఆందోళన పెరుగుతోంది.**డిగ్రీ ఉన్నా ఉద్యోగం దక్కని పరిస్థితి**ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య విద్యా వ్యవస్థకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరమే. నాలుగేళ్ల పాటు బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదివి మంచి మార్కులు, సర్టిఫికెట్లు సంపాదించినప్పటికీ, వాస్తవంగా ప్రాజెక్టులు నిర్వహించడం, సమస్యలను పరిష్కరించడం, ఏఐ సాధనాలను ఉపయోగించడం వంటి నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగం పొందడం కష్టమవుతోంది. మరోవైపు కంపెనీలకు అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు తగినంతగా లభించడం లేదు.నీతి ఆయోగ్ వికసిత్ భారత్ నివేదికలోనూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన లోపాలు వెల్లడయ్యాయి. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో 80 శాతం మందికి ప్రాక్టికల్ అనుభవం, పరిశ్రమలతో పరిచయం లేదని, 34 శాతం మందికి అవసరమైన నైపుణ్యాలు లేవని, 18 శాతం మంది ఇంటర్వ్యూలకు సరైన విధంగా సిద్ధంగా లేరని గుర్తించింది. ఈ గణాంకాలు విద్యా విధానంలో మార్పుల ఆవశ్యకతను స్పష్టం చేస్తున్నాయి.**విద్యా విధానంలో మార్పులు తప్పనిసరి**ఈ పరిస్థితులను అధిగమించాలంటే కళాశాలల్లో పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ప్రాక్టికల్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థులకు ప్రాజెక్టులు, ప్రయోగాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమలతో ప్రత్యక్ష అనుభవం కల్పించాలి. ప్రతి సంవత్సరం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను నవీకరించాలి. ఏఐ, డేటా సైన్స్, సైబర్ భద్రత, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి.అలాగే ఏఐ కారణంగా పాత ఉద్యోగ విధానాలు మారుతున్నాయని ఉద్యోగులను తొలగించడం మాత్రమే పరిష్కారం కాదు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త బాధ్యతలు చేపట్టేలా సిద్ధం

ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ఉద్యమంలో హస్మతుల్లా ఖాద్రి

■ ప్రజాస్వామ్య పరిరక్షణ.. ఓటు హక్కు సంరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ భారీ నిరసన.

■ రామ్‌లీలా మైదానంలో హోరెత్తిన నినాదాలు.. కాంగ్రెస్ పోరాటానికి మైనార్టీ విభాగం సంఘీభావం.











హైదరాబాద్, నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)

దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కు రక్షణే ప్రధాన లక్ష్యంగా ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం చైర్మన్, వైస్ చైర్మన్ హస్మతుల్లా ఖాద్రి పాల్గొన్నారు.ఏఐసీసీ పిలుపు మేరకు, ఏఐసీసీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్‌గఢి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో హస్మతుల్లా ఖాద్రి పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి తన సంఘీభావాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం ఈ నిరసన ప్రధాన ఉద్దేశమని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటు అనేది కేవలం ఎన్నికల్లో వేసే గుర్తు మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే పౌరుడి అత్యంత కీలకమైన హక్కు అని పేర్కొన్నారు. ఆ హక్కు పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాన్య పౌరుడి స్వరానికి ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని నాయకులు వెల్లడించారు.ఢిల్లీలో జరిగిన ఈ భారీ నిరసన కార్యక్రమంలో హస్మతుల్లా ఖాద్రి పాల్గొనడం టీపీసీసీ మైనార్టీ విభాగం తరఫున కాంగ్రెస్ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి మద్దతు తెలిపినట్లయింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ స్థాయి నాయకులు, పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగం ప్రజాసేవకా?

ముడుపుల వసూళ్లకా?

■ సర్కిల్--56లో నిబంధనలకు విలువ లేదా.. పలుకుబడికే ప్రాధాన్యమా?

■ రూ.10 లక్షల ముడుపుల ఆరోపణలపై అధికారుల మౌనం ఎందుకు?

■ జేసీబీతో కూల్చిన షెడ్డు మళ్లీ నిర్మాణం.. ఇదేం అధికారుల పనితీరు?

■ ముడుపులిస్తే అక్రమ నిర్మాణం సక్రమమవుతుందా?

■ కూల్చివేతలు కేవలం ప్రచారానికేనా? తెరవెనుక సహకారం ఎవరిది?

■ సర్కిల్--56 డిప్యూటీ కమిషనర్ సమాధానం చెప్పాల్సిందే!





కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ముడుపులో అందకపోతే ఇలానా.?

కుత్బుల్లాపూర్, నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులే మౌనం వహిస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేసేదెవరు? జేసీబీతో కూల్చివేసిన షెడ్డు మళ్లీ అదే స్థలంలో నిర్మాణమవుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? కూల్చివేతల పేరుతో హడావుడి చేసి ఆ తర్వాత తిరిగి నిర్మాణాలకు అవకాశం కల్పిస్తున్నారా? కొంపల్లి సర్కిల్--56 పరిధిలోని రామ్‌రెడ్డి నగర్‌లో భారీ షెడ్డు నిర్మాణ వ్యవహారం అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.

రూ.10 లక్షల ముడుపుల ఆరోపణలు.. నిజానిజాలు తేల్చేదెవరు?

ఈ షెడ్డు నిర్మాణ వ్యవహారంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో పాటు డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారుల పేర్లు ప్రస్తావిస్తూ రూ.10 లక్షల ముడుపుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? డబ్బులు ఇచ్చినవారెవరు? తీసుకున్న వారెవరు? ఆరోపణలకు ఆధారాలున్నాయా? అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మౌనం వీడి స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఉన్నతాధికారులు స్వతంత్ర విచారణకు ఆదేశించాలి.

కూల్చివేత ఒకసారి.. నిర్మాణం రెండోసారి!

అనుమతులు లేవంటూ గతంలో జేసీబీతో షెడ్డు కూల్చివేత చేపట్టినట్లు ప్రచారం జరిగింది. మరి ఇప్పుడు అదే స్థలంలో మళ్లీ నిర్మాణ పనులు ఎలా మొదలయ్యాయి? కూల్చివేత తర్వాత నిర్మాణం తిరిగి చేపట్టకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎవరిది? పనులు కొనసాగుతున్నా అడ్డుకోకపోవడానికి కారణమేమిటి? కూల్చివేతలన్నీ కేవలం కంటితుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయా?

ముడుపులిస్తే అక్రమం సక్రమమవుతుందా?

సామాన్యుడు అనుమతి లేకుండా చిన్న నిర్మాణం చేపడితే నోటీసులు, కూల్చివేతలతో హడావుడి చేసే యంత్రాంగం.. భారీ షెడ్డు విషయంలో ఎందుకు మౌనం వహిస్తోంది? నిబంధనలు అందరికీ ఒకేలా వర్తించవా? అనుమతులు లేకుంటే నిర్మాణం నిలిపివేయాలి. అనుమతులు ఉంటే వాటి వివరాలు ప్రజలకు వెల్లడించాలి. మధ్యలో ముడుపుల ఆరోపణలు ఎందుకు తెరపైకి వస్తున్నాయి? ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా?

వార్తలు రాసినా.. ఫిర్యాదులు చేసినా చలనం లేదా?

ఈ వ్యవహారంపై పత్రికల్లో కథనాలు ప్రచురి తమైనా అధికారుల నుంచి స్పష్టమైన స్పందన కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులకు స్పందించని యంత్రాంగం.. తిరిగి నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను ఎందుకు పట్టించుకోవడం లేదు? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? నిర్మాణ పనులు నిలిపివేయడానికి ఆదేశాలు ఇచ్చారా? ఇచ్చి ఉంటే వాటి అమలు ఎక్కడ?

డిప్యూటీ కమిషనర్‌కు సూటి ప్రశ్నలు!

రూ.10 లక్షల ముడుపుల ఆరోపణలపై విచారణకు సిద్ధమా? గతంలో కూల్చివేసిన షెడ్డు తిరిగి నిర్మాణమవుతుంటే బాధ్యులెవరు? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగుతున్నాయా? అధికారుల పాత్రపై వస్తున్న ఆరోపణలను ఉన్నతాధికారులు ఎలా తేల్చబోతున్నారు? ఉద్యోగం ప్రజాసేవ కోసం.. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ నిబంధనలను కాపాడటం కోసం. ముడుపుల ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణలో తేలాలి. కానీ కూల్చివేసిన షెడ్డు తిరిగి నిర్మాణమవుతున్నదన్న ఆరోపణపై అధికారులు ఇకనైనా సమాధానం చెప్పాలి. సర్కిల్--56లో నిబంధనలు అమలవుతున్నాయా? లేక పలుకుబడి, ముడుపుల ఆరోపణలే రాజ్యమేలుతున్నాయా? ఈ ప్రశ్నలకు ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలి!

భూగర్భ జలాలపై ఎల్‌నినో ప్రభావం - అడుగంటుతున్న పాతాళ గంగను పెంచే మార్గాలివే!



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావం వల్ల, భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటిపోతున్నాయి. కొన్ని చోట్ల, బోర్ల నుంచి నీటిని పొందడంలో ఇళ్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నీటి వినియోగంలో నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజూ వందలాది లీటర్ల నీరు వృథా అవుతోంది. ఇటువంటి విపత్కర పరిస్థితులలో మనం కొంచెం ఆలోచించి ముందుకు సాగితే నీటి వృథాను నివారించే అవకాశం ఉంది. ఇళ్లలో నీటిని ఆదా చేయడానికి నిపుణులు కొన్ని నియమాలను పాటించాలని సూచిస్తున్నారు.చాలా ఇళ్లలో ఆర్వో ప్లాంట్ల నుంచి వచ్చే నీటిని తాగడం అలవాటుగా మారింది. ఒక లీటరు తాగునీటిని అందించడానికి, యంత్రం 3 లీటర్ల నీటిని పంప్ చేస్తుంది. దీనివల్ల తాగడానికి ఉపయోగపడే దానికంటే ఎక్కువ నీరు వృథా అవుతుంది.సూచన: వ్యర్థ నీటిని ఒక బకెట్‌లో సేకరించాలి. దానిని బట్టలు ఉతకడానికి, ఇల్లు తుడుచుకోవడానికి ఉపయోగించాలి. దీనివల్ల నెలకు వేల లీటర్ల నీరు ఆదా అవుతుంది.ఇంకుడు గుంత తప్పనిసరిగా పడినప్పుడు, ఆ నీటిని సింక్‌లోకి మళ్లించాలి. దీనివల్ల వేసవిలో బోరుబావులు అడుగంటిపోకుండా ఉంటాయి. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి చేస్తే చాలా బాగుంటుంది.కుళాయి కింద కడగవద్దుచాలామంది వంటగదిలో కుళాయి కింద కూరగాయలు కడుగుతారు. అలా చేయడం వల్ల ప్రతిసారీ 15-20 లీటర్ల నీరు వృథా అవుతుంది. పళ్లు తోముకునేటప్పుడు లేదా గడ్డం చేసుకునేటప్పుడు కుళాయిని తెరిచి ఉంచవద్దు. దాన్ని మూసివేస్తే, రోజుకు 15 లీటర్ల నీటిని ఆదా చేసినవారవుతారు.

సూచన : ఒక బేసిన్‌లో నీళ్లు తీసుకుని అందులోనే స్నానం చేయాలి. బియ్యం కడిగిన నీటిని పారవేయకుండా మొక్కలకు ఉపయోగించాలి.షవర్ వద్దు బకెట్ వాడటమే మేలుచాలా ఇళ్లలో 50 శాతం నీరు బాత్రూంలలోనే వృథా అవుతుంది. షవర్ చేయడానికి 5 నుంచి 10 నిమిషాలు పడుతుంది. దీనికి సుమారు 100 లీటర్ల నీరు అవసరం.సూచన: బకెట్‌తో స్నానం చేసే అలవాటు చేసుకోవాలి. షవర్‌కు బదులుగా మగ్గును ఉపయోగించాలి.ఆలోచించి ఫ్లష్ చేయాలిటాయిలెట్లలో ఒక్కసారి ఫ్లష్ చేస్తే 30 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది. అదే పాత మోడల్ ఫ్లష్ అయితే 12-15 లీటర్ల నీటిని వాడుతుంది.సూచన: ఫ్లష్ ట్యాంక్‌లో ఇసుక లేదా నీటితో నింపిన ఒక లీటరు వాటర్ బాటిల్‌ను ఉంచాలి. దీనివల్ల ప్రతిసారి ఒక లీటరు నీరు ఆదా అవుతుంది. తక్కువ, ఎక్కువ నీటిని విడుదల చేయడానికి డ్యూయల్ బటన్‌ను ఉపయోగించాలి.దుస్తులు ఎలా ఉతుకుతున్నారు?చాలా మంది కొన్ని బట్టలను వాషింగ్ మెషీన్‌లో వేస్తారు. ఒక్కసారి ఆన్ చేస్తే మెషీన్ ద్వారా 60 లీటర్ల నీరు వృథా అవుతుంది.సూచన: డ్రమ్ పూర్తిగా దుస్తులతో నిండిన తర్వాతే వాషింగ్ మెషీన్‌ను ఆన్ చేయాలి. చేతితో ఉతకడం అలవాటు చేసుకుంటే మరింత నీటిని ఆదా చేయవచ్చు. మెషీన్ నుంచి వచ్చే నీటిని టాయిలెట్లను కడగడానికి ఉపయోగించాలి.

వాకిలి, వాహనాలు కడగడానికివాకిలిని పైపుతో కడిగినట్లయితే 100 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది. కారు లేదా ద్విచక్ర వాహనాన్ని కడగడం వల్ల 150 లీటర్ల నీరు వృథా అవుతుంది. సూచన: పైపు బదులు చీపురుతో ఊడ్చాలి. కారును బకెట్ నీటితో కడగాలి. బైక్‌ను తడి గుడ్డతో తుడవాలి.లీక్‌లు ఉన్నాయేమో చూసుకోవాలిఇంట్లో కుళాయి నుంచి నీరు కారుతూ ఉంటే తెలియకుండానే నెలకు 1000 లీటర్ల నీరు వృథా అవుతుంది. ఎక్కువ కుళాయిలు ఉన్న ప్రదేశాలలో ఇది ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఆ కుళాయిని లేదా వాకర్‌ను వెంటనే మార్చాలి. బోర్లపై దృష్టి సారించాలిఇళ్లలోని ట్యాంకులు బోర్ల ద్వారా నిండి వృథా అవుతున్నాయి. ప్రతి ఇంట్లో రోజుకు రెండు, మూడు సార్లు కుళాయిని తిప్పడంలో 10 నిమిషాల ఆలస్యం జరిగినా, వేలాది లీటర్ల నీరు నేలపైకి పొంగిపొర్లుతోంది.సూచన: బోరు వేసి మర్చిపోకుండా అలారం పెట్టుకొని ఆఫ్ చేసుకోవాలి. లేకపోతే ఆధునిక సాంకేతికతతో పనిచేసే ఆటోమేటిక్ యంత్రాలను ఏర్పాటు చేసి ట్యాంక్ నిండిన వెంటనే బోర్‌ను ఆపివేసేలా ఏర్పాటు చేసుకోవాలి.ఎల్?నినో ప్రభావం వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల జీవనశైలిలో మార్పు రావాలి. చాలామంది నల్లా ద్వారానే రకరకాల పనులు చేసుకోవడానికి అలవాటు పడ్డారు. దీనివల్ల చాలా నీరు వృథా అవుతోంది. వారు బకెట్‌లో నీటిని పట్టుకుని ఏ పనికైనా వాడుకోవాలి. నీరు లీక్ కాకుండా ప్రతి ఇంటికి మరమ్మతులు చేయాలి. అనేక చోట్ల మిషన్ భగీరథ నీరు వృథా అవుతోంది. అవసరమైనంత మాత్రమే వాడుకునేలా కుళాయిలు ఏర్పాటు చేయాలి. మిగిలిన నీరు వృథా కాకుండా చూడాలి. మిషన్ భగీరథ అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం

నవంబరు బిల్లులో ట్రూ అప్ ఛార్జీలు - మీకు గృహజ్యోతి పథకం ఉంటే సేఫ్



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ డిస్కంలు ట్రూ అప్? ఛార్జీలను ఈ నెల నుంచే వసూలు చేస్తున్నాయి. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ వినియోగదారునికి చెందిన ఈ నెల కరెంట్ బిల్లులో ట్రూ అప్ ఛార్జీల పేరిట రూ.28 అదనంగా వేశారు. 2022-23 సంవత్సరంలో వినియోగించిన విద్యుత్? యూనిట్ల మొత్తంను 12 నెలలకు సరాసరి తీయగా వచ్చిన మొత్తాన్ని నెల వారీ విద్యుత్తు యూనిట్‌గా లెక్కించి యూనిట్‌కు రూ.30 పైసల చొప్పున లెక్కించి ఈ నెల నుంచి కరెంట్ బిల్లులో నమోదు చేస్తున్నారు. ఈ లెక్కన బిల్లులో ఆ వినియోగదారునికి నెల వారీగా ఉపయోగించిన 95 యూనిట్లకు 30 పైసల చొప్పున రూ.28 ట్రూ అప్ ఛార్జీల పేరుతో బిల్లులో నమోదై వచ్చింది. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ఈ నెల బిల్లులో ట్రూ అప్ ఛార్జీలు కలిపి వస్తున్నాయి.ట్రూ అప్? ఛార్జీలకు ఈఆర్‌సీ అనుమతిట్రూ అప్ ఛార్జీల పేరిట యూనిట్‌కు 30 పైసల పెంపు వల్ల వంద యూనిట్లు వినియోగించే వారిపై నవంబరు నెలలో అదనంగా రూ.30, డిసెంబరు నుంచి 50 పైసల లెక్కన అదనంగా రూ.50 చెల్లించాల్సి వస్తుంది. 24 నెలల పాటు అంటే దాదాపు రెండేళ్లు ఈ ఛార్జీలు వసూలు చేసుకోవడానికి ఈఆర్‌సీ పర్మిషన్ ఇచ్చింది.నవంబర్ నెల నుంచే కరెంటు బిల్లులో ట్రూ అప్ ఛార్జీలు వస్తున్నాయి. ఇవి సాధారణ బిల్లులో కాకుండా ప్రత్యేకంగా వస్తోంది. ఆ ఏడాదిలో వినియోగించిన విద్యుత్తు యూనిట్ల సగటు లెక్కించి, యూనిట్లతో పాటు 30 పైసల చొప్పున లెక్కిస్తున్నారు. స్లాబ్‌లత గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించే వారికి ఉచిత కరెంట్?ను ఇస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది 200 యూనిట్ల లోపు కరెంట్?ను వినియోగిస్తున్నారు. గృహజ్యోతి కింద పేరిట వారి నుంచి వసూలు చేసే అవకాశం ఉండదు.2022-23 ఆర్థిక సంవత్సరంలో గృహజ్యోతి పథకం అమలులో లేదు. అయినా ఆ ఏడాదిలో వినియోగించిన విద్యుత్తు యూనిట్లను బిల్లులో చూపినా ప్రస్తుత నెలలో 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న వారికి మైనస్‌లోనే కరెంట్ బిల్లు వస్తోంది. ఆ లెక్కన 200 యూనిట్ల లోపు విద్యుత్తును వాడుకుంటే ఇటు గృహజ్యోతితో పాటు ట్రూ అప్ ఛార్జీల భారం ఏ మాత్రం ఉండదు

కోమటికుంట చెరువులో అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు?

●వాసవి కన్స్ట్రక్షన్స్ 8, 9వ బ్లాకులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

●హైకోర్టు ఉత్తర్వులున్నా చర్యల్లో జాప్యమెందుకు? -- ఆకుల సతీష్

●ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వరుస ఫిర్యాదులు



కుత్బుల్లాపూర్: నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

చెరువుల పరిరక్షణకు చట్టాలు, న్యాయస్థానాల ఉత్తర్వులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో చర్యలు ఎందుకు కనిపించడం లేదని ఆకుల సతీష్ అధికారులను ప్రశ్నించారు. బాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో వాసవి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన 8, 9వ బ్లాకుల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఈ మేరకు ఫిర్యాదు అందజేశారు. గతంలో ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఉత్తర్వుల మేరకు సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. అయినప్పటికీ హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వివాదాస్పద హెచ్ఎండీఏ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని నిర్మాణ పనులు తిరిగి కొనసాగుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జాయింట్ సర్వే నిర్వహించాలని హైడ్రా అధికారులు ఏప్రిల్‌లోనే సంబంధిత శాఖలకు లేఖలు రాసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేకపోవడంపై అధికారుల తీరును ప్రశ్నించారు. వెంటనే సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ ఎక్కడ?

బాచుపల్లి సాయినగర్‌లోని సర్వే నంబర్ 186లో సుమారు 11 గుంటల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించిన నేపథ్యంలో, ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కబ్జాలకు గురికాకుండా రక్షించాలని కోరారు. ప్రజా ప్రయోజ నాల దృష్ట్యా ఆ స్థలాన్ని కమ్యూనిటీ అవసరాలకు కేటాయించాలని మరో ఫిర్యాదు సమర్పించారు.

ఆర్మీ భూమి సర్వే నివేదిక ఏమైంది?.

కొంపల్లి సర్వే నంబర్ 100లోని ఆర్మీ భూమి ఆక్రమణ ఆరోపణలపై నిర్వహించిన సర్వే నివేదికను ఇప్పటివరకు అందించకపోవడంపై కూడా ఆకుల సతీష్ ప్రశ్నించారు. సర్వే నివేదికను వెంటనే అందజేయడంతో పాటు ఆక్రమణలు ఉన్నట్లు తేలితే ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.చెరువులు, ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ఫిర్యాదులను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్‌రావు, మాధవరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి:


- మహమ్మద్ ఇలియాస్



దోమ, నవంబర్ 03 : మహబూబ్ నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా కొత్తగా రూపొందుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా దోమ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ ఇలియాస్ కోరారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు 01 నవంబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు, అలాగే గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తప్పనిసరిగా ఫారం-18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ?ఓటు హక్కు నమోదుకు చివరి తేదీ నవంబర్ 06, 2026 అని ఆయన గుర్తుచేశారు. పట్టభద్రులందరూ గడువులోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, తమ ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పరిగిలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.

- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు - మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి



పరిగి, నవంబర్ 03 :

బీఆర్ఎస్ నాయకులు ఎదిరే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు పరిగి పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేశ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి మాట్లాడుతూ... పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరగడం సంతోషదాయకమని తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో పరిగి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకు లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, పరిగి మండల బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

●అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి

●తుకారాంగేట్‌లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించిన మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, రామేశ్వర్ గౌడ్







అడ్డగుట్ట : నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.తుకారాంగేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వారు ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులను నేరుగా కలుసుకుని ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించారు.వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించడంతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదు చేసుకునేలా పట్టభద్రులను చైతన్యపరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, సత్తయ్య గౌడ్, మహమ్మద్, శ్రీరాములు, దేవయ్య, మల్లేష్, రామస్వామి, శివ, నరేష్, రామప్ప, శంకర్, విజయ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'ఆల్ సోల్స్ డే' వేడుకలు



పూడూర్, నవంబర్ 03


వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పెద్ద మేడిపల్లిలో గ్రామంలోని శ్మశానవాటికలో సమస్త విశ్వాసుల ఆత్మల పండుగ (ఆల్ సోల్స్ డే) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి గ్రామం నుండి సుమారు 500 మందికి పైగా ప్రజలు హాజరై, మరణించిన తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయుల జ్ఞాపకార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలు ఎంతో భక్తిపూర్వకంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ?ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా యేసు, ప్రదీప్, చిన్నతమ్మి, నర్సింహులు, శేషి, సత్యమ్మ కళావతి అందించిన సహకారం, సేవాభావం, అంకితభావం అభినందనీయం అని నిర్వాహకులు పేర్కొన్నారు. ?ఈ వేడుకలకు హాజరై ప్రార్థనల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మరణించిన సమస్త విశ్వాసుల ఆత్మలకు సర్వేశ్వరుడు నిత్యశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.

17 ఏళ్లుగా సమస్యల వలయంలో రాజీవ్ గృహకల్ప!

●సీఎంసీ కార్యాలయం ఎదుట సంక్షేమ సంఘం నిరసన

●డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

●డీసీ లక్ష్మీ ప్రసన్నకు వినతిపత్రం



కుత్బుల్లాపూర్, నవంబరు 2 (పీపుల్స్ న్యూస్)

రాజీవ్ గృహకల్ప కాలనీలో సమస్యలు ఏళ్ల తరబడి పేరుకుపోతున్నా అధికారులకు పట్టడం లేదా? పదివేల మందికి పైగా నివసిస్తున్న కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో జాప్యం ఎందుకు? 17 ఏళ్లు గడిచినా అభివృద్ధికి నోచుకోకపోవడంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చింతల్ సీఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం ప్రజావాణిలో డీసీ లక్ష్మీ ప్రసన్నకు వినతిపత్రం అందజేశారు.





సమస్యలు ఎన్నో.. పరిష్కారం మాత్రం శూన్యం!

కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, సీసీ రోడ్లు నిర్మించాలని, మహిళా భవనం, సంక్షేమ సంఘం కార్యాలయం ఏర్పాటు చేయాలని, పార్కులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించి వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ బూత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కాలనీ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అధికారులను నిలదీశారు.

17 ఏళ్లుగా ఇదే దుస్థితి ఎందుకు?

ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారం అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి మాట్లాడుతూ సుమారు 17 ఏళ్ల క్రితం ఏర్పాటైన రాజీవ్ గృహకల్పలో ప్రస్తుతం పదివేల మందికి పైగా నివసిస్తున్నారని తెలిపారు. ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ అందుకు తగిన మౌలిక వసతులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రజల అవసరాలను గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కాలనీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: డీసీ.

సంక్షేమ సంఘం అందించిన వినతిపత్రంపై డీసీ లక్ష్మీ ప్రసన్న సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో కోశాధికారి నర్సింహారెడ్డి, జగదీశ్, బాస్సువాడ వెంకటేష్, నాగభూషణం, సంక్షేమ సంఘం నాయకులు, మహిళా సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు సమష్టి కృషి చేయాలి : ఆర్జేడీ సోమిరెడ్డి

ఊట్కూర్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు (సమష్టిగా కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాల కులు సోమిరెడ్డి సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపోర్ల పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించి, సమావేశం నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన బోధనా పద్ధతులను తరగతి గదుల్లో అమలు చేస్తూ విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందిం చాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పాఠశాల విద్యా ప్రమాణాలు, సదుపాయాలను పరిశీలించారు. కాంప్లెక్స్ సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఎంఈఓ మాధవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌ను అభినందించారు.

ప్రభుత్వ భూమిపై అక్రమాల ఆరోపణలు..

అధికారులది గాఢ నిద్రా?

- సర్వే నంబర్ 342లో వందలాది గదుల నిర్మాణాలపై ఎందుకీ మౌనం?
- బుర్గరాజు వ్యవహారంపై ఫిర్యాదులు చేసినా స్పందించని యంత్రాంగం!
- ప్రభుత్వ ఆస్తిని కాపాడలేని అధికారులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?
- కలెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూడాలా.. లేక ఆక్రమణలు పూర్తయ్యే వరకు వేచి చూడాలా?
- ప్రభుత్వ భూమికి దిక్కెవరు?
- సర్వే నంబర్ 342లో వందలాది గదుల నిర్మాణాల ఆరోపణలు!
- బుర్గరాజు వ్యవహారంపై అధికారుల అంతులేని మౌనం!
- ఫిర్యాదులు బేఖాతర్.. వార్తా కథనాలు బుట్టదాఖలా?
- రెవెన్యూ, పోలీస్ శాఖలు నిద్రపోతున్నాయా?
- ప్రభుత్వ ఆస్తి పరిరక్షణ గాలికొదిలేశారా?



కుత్బుల్లాపూర్ : నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ భూమి పరిరక్షణ అధికారుల బాధ్యత కాదా? ప్రభుత్వ స్థలంలో వందలాది గదుల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా సంబంధిత శాఖలు ఎందుకు నోరు మెదపడం లేదు? ఫిర్యాదులు అందినా.. వార్తా కథనాలు ప్రచురితమైనా.. అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడం వెనుక ఆంతర్యమేమిటి? గాజుల రామారం పరిధిలోని కైసర్‌నగర్ సర్వే నంబర్ 342 వ్యవహారం ఇప్పుడు అధికార యంత్రాంగం పనితీరుపైనే తీవ్ర ప్రశ్నలు సంధిస్తోంది. ఈ వ్యవహారంలో బుర్గరాజు పేరు పదేపదే ప్రస్తావనకు వస్తున్నా ఇప్పటివరకు నిర్మాణాలపై సమగ్ర విచారణ ఎందుకు జరగడం లేదన్నది స్థానికుల ప్రశ్న. భూమి ఎవరిది? నిర్మాణాలకు అనుమతులిచ్చిందెవరు? వందలాది గదుల నిర్మాణాలకు సంబంధించి అధికారిక రికార్డులు ఏమంటున్నాయి? ప్రభుత్వ భూమి అయితే ఇప్పటివరకు ఆక్రమణల నిరోధానికి తీసుకున్న చర్యలేమిటి?

అధికారులు మౌనంగా ఉంటే ఆక్రమణలకు పరోక్ష ప్రోత్సాహమేనా?

సామాన్యుడు చిన్న గోడ నిర్మించాలన్నా అనుమతుల పేరుతో నిబంధనలు గుర్తుచేసే అధికారులు. వందలాది గదుల నిర్మాణాల ఆరోపణలపై మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారు? క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అధికారులకు సమయం లేదా? లేక చర్యలు తీసుకోవడంలో ఏదైనా ఒత్తిడి ఉందా? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలే సమాధానం చెప్పాలి.

ఫిర్యాదులు బుట్టదాఖలా.. వార్తలు పట్టించుకోరా?

ప్రజల ఫిర్యాదులు, పత్రికల్లో ప్రచురితమవుతున్న కథనాలు అధికారుల దృష్టికి వెళ్లడం లేదా? వెళ్లినా స్పందించకపోవడానికి కారణమేమిటి? గతంలో ఏమైనా నోటీసులు జారీ చేశారా? కేసులు నమోదయ్యాయా? విచారణ నివేదికలు ఉన్నాయా? ఉంటే వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? ప్రభుత్వ భూమి పరిరక్షణలో బాధ్యతారాహిత్యానికి ఎవరు సమాధానం చెబుతారు?

కలెక్టర్ జోక్యం చేసుకోకపోతే బాధ్యత ఎవరిది?

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సర్వే నంబర్ 342లో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించాలి. భూమి స్వరూపం, యాజమాన్య హక్కులు, నిర్మాణ అనుమతులు, గదుల సంఖ్యపై పూర్తి వివరాలు వెల్లడించాలి. ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే స్పందించకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? ఫిర్యాదులకు స్పందన లేదు.. వార్తలకు సమాధానం లేదు.. చర్యల జాడ లేదు! సర్వే నంబర్ 342 వ్యవహారంలో అధికారుల మౌనానికి తెరపడేదెప్పుడు? ప్రభుత్వ ఆస్తి పరిరక్షణపై జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా కదులుతుందా? లేక ప్రజల ప్రశ్నలకు సమాధానంగా మిగులుతుందా?





హైదరాబాదీలకు అలర్ట్- తాగునీటి సరఫరా బంద్!



హైదరాబాద్: హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో రేపటి నుంచి 36 గంటలపాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి తెలిపింది. ఈ మేరకు వినియోగదారులు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకుని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేసింది. నవంబర్ 3 ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 4 సాయంత్రం 6 గంటల వరకు మరమ్మతు పనుల జరుగనున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు తెలిపింది.

36 గంటల పాటు తాగునీటి సరఫరా బంద్

భాగ్యనగర తాగునీటి అవసరాలు తీరుస్తున్న జంట జలాశయాల్లో ఒకటైన గండిపేట నుంచి తాగునీటి లీకేజీలపై జలమండలి ప్రత్యేక దృష్టి సారించింది. రాతి కాలువ ద్వారా గండిపేట నుంచి 20 ఎంజీడీల నీరు నగరంలోని వివిధ ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సరఫరా అవుతోంది. వందేళ్లకుపైగా పురాతనకావడంతో చాలా చోట్ల లీకేజీల కారణంగా భారీగా నీరు వృథా అవుతోంది. పలుమార్లు నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి ప్రయత్నించినప్పటికీ ఎక్కడో ఓ చోట నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా సబ్జా కాలనీ, టోలిచౌకి, మణికొండ ప్రాంతాల వద్ద భారీగా లీకేజీలు ఏర్పడ్డాయి. వాటిని అరికట్టేందుకు జలమండలి మరమ్మతు పనులు చేపట్టనుంది. ఈ కారణంగా రేపటి నుంచి 36 గంటలపాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి ప్రకటించింది.

ఈ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నవంబర్ 3న ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 4 సాయంత్రం 6 గంటల వరకు గండిపేట నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు జలమండలి వెల్లడించింది. సింగూరు, మంజీరా, కృష్ణా, గోదావరి సహా ఇతర జలవనరుల నుంచి తాగునీటి సరఫరా యథాతథంగా కొనసాగుతుందని తెలిపింది. గోషామహల్, కార్వాన్ సర్కిళ్లలోని రెడ్‌హిల్స్, నాంపల్లి, మల్లేపల్లి, సీతారాంబాగ్, గోడేకీ ఖబర్, హిందీనగర్, అసెంబ్లీ, సెక్రటేరియట్, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శ్‌నగర్, నాంపల్లి సౌత్ సెంట్రల్ రైల్వే ప్రాంతం, గన్‌ఫౌండ్రీ, గోల్కొండ జోన్ లోని చింతల్ బస్తీ, విజయనగర్ కాలనీ, ఓల్డ్ మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, అహ్మద్‌నగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోనుంది. అలాగే కవాడిగూడ సర్కిల్‌లోని కవాడిగూడ, గాంధీనగర్ వార్డుల పరిధిలోని దోమలగూడ, జూబ్లీహిల్స్ సర్కిల్?లోని బంజారాహిల్స్ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు జలమండలి పేర్కొంది. అంతరాయం ఏర్పడే ప్రాంతాల్లోని వినియోగదారులు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకుని పొదుపుగా వినియోగించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది.

ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్య పెంచాలి

ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని తాగునీటికి కాకుండా ఇతర అవసరాలకు విస్తృతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు ఎస్టీపీని సందర్శించిన ఆయన శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యతతో పాటు గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ కార్యకలాపాలను పరిశీలించారు. ట్యాంకర్ల ఫిల్లింగ్, సరఫరా, నిర్వహణ తీరును సమీక్షించారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచి శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు.

ఎస్టీపీ వద్ద డిస్?ప్లే బోర్డులు

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల బుకింగ్, కేటాయింపు, ఫిల్లింగ్, డెలివరీ ప్రక్రియలను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్? రెడ్డి తెలిపారు. సంబంధిత డైరెక్టర్లు, మేనేజర్లు, ఆపరేటర్లు, ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌ఛార్జిలు, ట్యాంకర్ డ్రైవర్లు తప్పనిసరిగా యాప్‌ను వినియోగించాలని ఆదేశించారు. అనంతరం జలమండలి అధికారులు, మైండ్‌స్పేస్, రహేజా గ్రూప్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైన జలమండలి ఎండీ, ఆయా సంస్థల నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ తదితర తాగేతర అవసరాలకు మంచినీటికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు. ఇందుకు అవసరమైన గ్రీన్ వాటర్ సరఫరా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఎస్టీపీ వద్ద ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటి దీూణ, జూణ, ూూ, జూఽ వంటి కీలక పారామీటర్ల వాస్తవ విలువలతో పాటు నిర్దేశిత ప్రమాణాలను ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సూచించారు.

ఫాక్స్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో విరుచుకుపడిన హైడ్రా బుల్డోజర్లు - మల్లారెడ్డి ఫామ్‌హౌస్ ప్రహరీ కూల్చివేత

హైదరాబాద్:



చెరువుల పునరుద్ధరణలో భాగంగా జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ అభివృద్ధి పనులను మొదలుపెట్టిన హైడ్రా ఆ సరస్సు ఎఫ్?టీఎల్ పరిధిలోని ఆక్రమణలు, అక్రమ కట్టడాలను ఒక్కొక్కటిగా తొలగిస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏకంగా అర కిలోమీటరు మేర కట్ట నిర్మించడాన్ని హైడ్రా తీవ్రంగా పరిగణించి చర్యలు చేపట్టింది. కట్టను హద్దుగా చేసుకొని ఫామ్ హౌస్ నిర్మాణానికి కట్టిన ప్రహరీని కూల్చి వేసింది. మల్లారెడ్డి ఫామ్‌హౌస్ ప్రహరీ కూల్చివేతకొన్నిచోట్ల హద్దుగా వేసిన ఇనుప కంచెను కూడా తొలగించింది. ఫాక్స్ సాగర్‌కు మరోవైపు ఎఫ్‌టీఎల్ పరిధిలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఫామ్ హౌస్ ప్రహరీని కూడా హైడ్రా కూల్చివేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్?జోన్? పరిధిలో మట్టిని నింపి ప్రహరీ నిర్మించి ఏర్పాటు చేసిన గేటును పూర్తిగా తొలగించింది. దూలపల్లి గ్రామంలో చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబసభ్యులకు సంబంధించిన ఫామ్ హౌస్ ఉంది. సర్వే నెంబరు 124లో ఫాక్స్?సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధి ఉండగా వాటిని పట్టించుకోకుండా ప్రహరీ నిర్మించి గేటు పెట్టినట్లు హైడ్రా గుర్తించింది. ఆక్రమణలు తొలగింపుఎఫ్‌టీఎల్ హద్దుల్లో ఉండడంతో ప్రహరీని తొలగించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. దాదాపు 15 ఎకరాల వరకూ ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి జరిగి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు ప్రహరీ నిర్మించినట్లు హైడ్రా నిర్ధారించింది. జీడిమెట్ల సర్వే నెంబరు 41, 42లలో దాదాపు 20 ఎకరాల మేర ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో వచ్చిన ప్రహరీని కూడా హైడ్రా తొలగించింది. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ రెవెన్యూ, జీహెచ్?ఎంసీతో పాటు సాంకేతిక ఆధారాలతో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది.

ఈ 4 నదుల్లో నీళ్లు తాగితే అంతే - కలవరపెడుతున్న పీసీబీ నివేదిక



హైదరాబాద్: కాలుష్య ప్రభావిత నదీ ప్రాంతాల జాబితాను సీపీసీబీ(కేంద్రకాలుష్యనియంత్రణ మండలి) సవరించింది. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాలను ఈ జాబితా నుంచి తొలగించింది. అయినప్పటికీ కృష్ణా, గోదావరి, మంజీరా, మూసీ నదులు ఇంకా కాలుష్య కోరల్లోనే ఉన్నాయి. వీటిలో ఆక్సిజన్? ప్రమాదకరంగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. అన్నిటి కంటే మంజీరో కాలుష్య ప్రభావం అధికంగా ఉంది.2002లో రాష్ట్రంలో 9 కాలుష్య ప్రభావిత ప్రాంతాలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గుర్తించింది. అయితే సవరించిన నివేదికలో అందులోని నాలుగింటిని తొలగించినట్లుగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది.కాలుష్య జాబితా నుంచి తొలిగించినవి ఇవేఈ మేరకు నక్కవాగు, కిన్నెరసాని, కరకవాగు, మున్నేరు నదీ ప్రాంతాలను కాలుష్య జాబితా నుంచి సీపీసీబీ తొలగించినట్లు వివరించింది. మిగిలిన ఐదింటిలో మానేరు నుంచి శాంపిల్స్ సేకరణకు నీటి లభ్యత లేదని పేర్కొంది. రాష్ట్రంలోని నదులు, చెరువులు, బోరుబావులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, డ్రైనేజీలు ఈ విధంగా మొత్తం 57 ప్రాంతాల నుంచి 580 నీటి శాంపిల్స్?ను సేకరిస్తున్నట్లుగా తెలిపింది.పరిమితి దాటుతున్న బీఓడీనదుల వారీగా బయలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ వివరాల్ని కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వానికి నివేదించింది. దాని ప్రకారం– నదీ జలాల నాణ్యతను నిర్ణయించే కీలక ప్రమాణాల్లో ఒకటైన బీఓడీ(బయో ఆక్సిజన్? డిమాండ్) పరిమితి దాటుతోంది. సాధారణంగా మంచి నాణ్యత కలిగిన నదీ జలాలైతే లీటరు నీటిలో బీఓడీ 3 మిల్లీ గ్రాముల్లోపు ఉండాలి.మంజీరాలో 3 రెట్లు అధికం : సింగూరు నుంచి పాపన్నపేట వరకు మంజీరా నదిలో బయలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ మూడు రెట్లు అధికంగా 12 మిల్లీ గ్రాములకు చేరింది.మూసీలో రెండింతలు అధికం : బాపూఘాట్ నుంచి కృష్ణా నదిలో కలిసే వాడపల్లి వరకు మూసీ నదిలోని బయాలాజికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ) రెండింతలు అధికమై 9 మిల్లీ గ్రాములుగా రికార్డ్ అయింది.కృష్ణా, గోదావరిలోనూ డేంజర్ లెవల్స్ : గద్వాల వంతెన నుంచి వాడపల్లి వరకు కృష్ణా నదిలో పొచ్చెర జలపాతం నుంచి బూర్గంపహాడ్ వరకు గోదావరిలో బయాలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ పరిమితి కంటే అధికంగా 3.6 మి.గ్రా. చొప్పున నమోదైంది.

క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం - కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు



హైదరాబాద్: సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్? ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్? పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులునిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజకవర్గాల్లో ఒకటి–రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీలాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది.మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటరీప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. శేరిలింగంపల్లిలో అన్ని ఫ్లాట్లకు లబ్ధిదారులు ఉన్నప్పటికీ, వారిలో ఒకరు, ఇద్దరు మాత్రమే డబ్బు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. ఆదివారం రాత్రి వరకు వాయిదాలు (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీలాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది.మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటరీప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. శేరిలింగంపల్లిలో అన్ని ఫ్లాట్లకు లబ్ధిదారులు ఉన్నప్పటికీ, వారిలో ఒకరు, ఇద్దరు మాత్రమే డబ్బు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. ఆదివారం రాత్రి వరకు వాయిదాలు (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

ప్రభుత్వ భూమిపై అక్రమ షెడ్ల దందా..

టౌన్ ప్లానింగ్ అధికారులది ప్రేక్షక పాత్రా?

- అక్రమ షెడ్లకు అండ ఎవరిది? అధికారుల జేబుల్లోకి ముడుపులా?
- ప్రభుత్వ భూమి కబ్జా.. టౌన్ ప్లానింగ్‌లో ముడుపుల మాయాజాలమా?
- రూ.5 లక్షల ఆరోపణలపై విచారణ ఏదీ? ఏసీపీ మౌనమే అంతుచిక్కని మర్మం!
- ప్రభుత్వ భూమికి రక్షకులా.. అక్రమ నిర్మాణాలకు ప్రేక్షకులా?
- నిబంధనలు పక్కన.. నోట్లకే పెద్దపీటా? గాజులరామారం టౌన్ ప్లానింగ్‌పై ప్రశ్నల వర్షం!
- రూ.5 లక్షల ముడుపుల ఆరోపణలు నిజమేనా? ఏసీపీ మౌనం వెనుక మర్మమేమిటి?
- ముడుపులిస్తే నిర్మాణాలకు రక్షణా? ఇవ్వకుంటే కూల్చివేతలా?
- ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా కదలని అధికారులు.. ఉద్యోగ ధర్మం ఏమైంది?
- వరుస కథనాలకూ స్పందన శూన్యం.. అధికారుల బాధ్యత ఎక్కడ?









కుత్బుల్లాపూర్, నవంబర్ (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందన్న ఆరోపణలు.. భారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతోందన్న ఫిర్యాదులు.. రూ.5 లక్షల ముడుపులంటూ ప్రచారంలో ఆరోపణలు.. వీటన్నింటిపై పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నా గాజులరామారం సర్కిల్--57 టౌన్ ప్లానింగ్ విభాగంలో చలనం కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహాదేవపురం సర్వే నంబర్ 329లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాలపై అధికారులు ఎందుకు నోరు విప్పడం లేదు? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనంగా ఉంటే ప్రభుత్వ భూములకు దిక్కెవరు?

అక్రమ షెడ్డు నిర్మాణం.. అధికారుల కళ్లు ఎక్కడున్నాయి?

రామ్‌కీ మార్వెల్ వన్ సమీపంలోని సర్వే నంబర్ 329లో భారీ షెడ్డు నిర్మాణం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. నిర్మాణ అనుమతులు ఉన్నాయా? భూమి ఎవరి ఆధీనంలో ఉంది? రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వరూపం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? క్షేత్రస్థాయి తనిఖీలు చేయడానికి కూడా సమయం లేదా? లేక తనిఖీల నివేదికలు బయటకు రాకూడదనే పరిస్థితి ఉందా?

రూ.5 లక్షల ముడుపుల బాగోతం.. నిజాలు నిగ్గు తేల్చే దమ్ముందా?

టౌన్ ప్లానింగ్ ఏసీపీకి రూ.5 లక్షల ముడుపులు అందాయంటూ ప్రచారంలో ఉన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు అధికారిక వివరణ ఎందుకు లేదు? ఆరోప ణలు నిజమైతే ఎవరి పాత్ర ఉంది? నిరాధారమైతే ఎందుకు ఖండించడం లేదు? ఉన్నతాధికారులు స్వతంత్ర విచారణకు ఆదేశించడానికి వెనుకాడుతున్నారా? ఆరోపణలపై మౌనం వహిస్తే ప్రజల్లో అనుమానాలు తొలగిపోతాయా?

ముడుపులిస్తే సక్రమం.. ఇవ్వకుంటే అక్రమమా?

టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో నిబంధనలకు విలువ ఉందా? లేక నోట్ల కట్టలకే ప్రాధాన్యమా? ఒకే తరహా నిర్మాణాలపై భిన్నమైన చర్యలు ఎందుకు? పలుకుబడి, ఆర్థిక లావాదేవీల ఆధారంగా చర్యలు మారుతున్నాయన్న అనుమానాలకు అధికారులు సమాధానం చెప్పాలి. ప్రభుత్వ ఉద్యోగం ప్రజాసేవ కోసమా? వ్యక్తిగత ప్రయోజనాల కోసమా? ఈ ప్రశ్నలకు పారదర్శక విచారణే సమాధానం చెప్పాలి.

కూల్చివేతల పేరుతో కంటి తుడుపు చర్యలా?

ఒకవైపు కూల్చివేతలంటూ హడావుడి.. మరోవైపు తిరిగి నిర్మాణాలు మొదలవుతున్నాయన్న ఆరోపణలు! కూల్చివేతలు జరిగితే మళ్లీ నిర్మాణాలు ఎలా మొదలవుతున్నాయి? కూల్చివేతల తర్వాత పర్యవేక్షణ ఎవరు చేయాలి? నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ప్రభుత్వ భూములు కాపాడబడతాయా? కూల్చివేతల పేరుతో ప్రజలకు చూపించేది ఒకటి.. క్షేత్రస్థాయిలో జరిగేది మరొకటా?

వార్తలు ప్రచురించినా స్పందన లేదా?

అధికారులకు బాధ్యత గుర్తు లేదా?

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం పత్రికల బాధ్యత. వాటిపై స్పందించి వాస్తవాలను వెల్లడించడం అధికారుల బాధ్యత. కానీ వరుస కథనాలు వచ్చినా కనీస వివరణ లేకపోవడం ఎందుకు? ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఎందుకు? అధికారుల మౌనం అక్రమ నిర్మాణదారులకు ధైర్యాన్ని ఇస్తోందన్న విమర్శలను ఎలా ఖండిస్తారు?

ఉన్నతాధికారులారా.. మీ పర్యవేక్షణ ఎక్కడ?

జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిద్రలేచి సర్వే నంబర్ 329పై సమగ్ర విచారణ చేపట్టాలి. రెవెన్యూ రికార్డుల ఆధారంగా భూమి స్వరూపాన్ని నిర్ధారించాలి. నిర్మాణ అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలి. రూ.5 లక్షల ముడుపుల ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపించాలి. విధుల్లో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

చివరిగా అధికారులకు సూటి ప్రశ్నలు..

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అడ్డంకి ఏమిటి? రూ.5 లక్షల ముడుపుల ఆరోపణలపై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు? పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా స్పందించకపోవడానికి కారణమేమిటి?ప్రభుత్వ భూమి ఎవరి సొత్తు కాదు.. ప్రజల ఆస్తి! దాన్ని కాపాడాల్సిన అధికారులే మౌనం వహిస్తే ఇక ఆక్రమణలను అడ్డుకునేది ఎవరు? గాజులరామారం టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనానికి సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది!

48 ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్టు ఆమె తెలిపారు. తన 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంచు లక్ష్మి... చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'టీచ్ ఫర్ చేంజ్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన లక్ష్మి... గ్రామీణ విద్యార్థుల కోసం అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.

దత్తత తీసుకున్న పాఠశాలల్లో స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

రూ.800 కోట్ల క్లబ్‌లోకి 'జైలర్ 2'..

కోలీవుడ్‌లో రజనీకాంత్ సరికొత్త రికార్డ్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 18 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్ల వసూళ్ల మార్క్‌ను దాటిన తొలి తమిళ చిత్రంగా ఈ సినిమా రికార్డు నెలకొల్పింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అక్టోబర్ 15న విడుదలైన ఈ యాక్షన్ కామెడీ సీక్వెల్, వసూళ్లలో తన జోరును కొనసాగిస్తోంది.

ప్రముఖ ట్రేడ్ ట్రాకర్ 'సాక్‌నిల్క్' వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 18వ రోజు నాటికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 808 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో దేశీయంగా రూ. 456 కోట్ల నెట్ (సుమారు రూ. 534 కోట్ల గ్రాస్) రాబట్టగా, విదేశాల్లో రూ. 273-274 కోట్ల వరకు వసూళ్లు సాధించింది. 18వ రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 11.2 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం.ఈ భారీ వసూళ్లతో 'జైలర్ 2' తమిళ చిత్ర పరిశ్రమలో మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. రజనీకాంత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన '2.0' చిత్రం లైఫ్‌టైమ్ కలెక్షన్లను కూడా ఇది అధిగమించింది. అంతేకాకుండా 'పీకే', 'ఛావా' వంటి చిత్రాల మొత్తం వసూళ్లను కూడా దాటి 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ వారం చివర్లో 'రామాయణ' వంటి భారీ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో 'జైలర్ 2' వసూళ్ల వేగం కొంత తగ్గే అవకాశం ఉంది.

షారుఖ్ పుట్టినరోజున ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్..

'కింగ్' సాంగ్ విడుదల



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తన 61వ పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులకు అదిరిపోయే కానుకను అందించాడు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ స్పై యాక్షన్ చిత్రం 'కింగ్' నుంచి తొలి పాటను విడుదల చేశారు. 'తు మిల్ జాయే' పేరుతో వచ్చిన ఈ గీతాన్ని ఆదివారం రాత్రి విడుదల చేయగా, ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది.ఈ పాటలో షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా పండింది. బీచ్, కేఫ్ వంటి రమణీయ లొకేషన్లలో వీరిద్దరిపై చిత్రీకరించిన సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సచిన్-జిగర్ సంగీతం సమకూర్చిన ఈ గీతాన్ని అరిజిత్ సింగ్, మధుబంతి బాగ్చి ఆలపించారు. ప్రముఖ అంతర్జాతీయ సింగర్ ఎడ్ షీరన్ ఆలపించిన ఇంగ్లిష్ ర్యాప్ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దీనికి కుమార్ హిందీ సాహిత్యం అందించగా, ఎడ్ షీరన్ ర్యాప్ రాశారు. ఈ వీడియోలో షారుఖ్ తన షర్ట్‌లెస్ లుక్‌తో పాటు కొన్ని పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్సులతో అలరించాడు.సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్‌తో పాటు ఆయన కుమార్తె సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కింగ్' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రేమలో దారుణంగా మోసపోయా : రెజీనా కసాండ్రా



ఇతరుల ప్రేమ కన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం ముఖ్యమన్న నటి విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు.

ఈ కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సలహా ఇచ్చారు.

'నగీనా'గా మారిన జాన్వీ.. తల్లి శ్రీదేవికి ఐకానిక్ నివాళి!



యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని మరోసారి గుర్తుచేసుకున్నారు. హాలోవీన్ సెలబ్రేషన్ ను పురస్కరించుకుని, శ్రీదేవి కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిన 'నగీనా' (1986) సినిమాలోని ఆమె ఐకానిక్ లుక్‌ను రీక్రియేట్ చేశారు. అచ్చం తన తల్లిని పోలినట్టుగా సిద్ధమై, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, హాలోవీన్ కోసం జాన్వీ కపూర్ 'నాగిన' చిత్రంలోని శ్రీదేవి పాత్రను ఎంచుకున్నారు. గులాబీ రంగు కాస్ట్యూమ్, దానికి సరిపోయే ఆభరణాలు, ప్రత్యేకమైన మేకప్, హెయిర్‌స్టైల్‌తో అప్పటి శ్రీదేవిని గుర్తుకుతెచ్చారు. కేవలం గెటప్‌తోనే సరిపెట్టకుండా, 'నగీనా' సినిమా పోస్టర్‌ను, కొన్ని నాటకీయ దృశ్యాలను కూడా రీక్రియేట్ చేసి అభిమానులను ఆకట్టుకున్నారు.ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ జాన్వీ ఓ భావోద్వేగ క్యాప్షన్ జోడించారు. "అందరికీ హ్యాపీ హాలోవీన్. సినీ చరిత్రలోని అత్యంత ఐకానిక్ క్షణాలలో ఒకదాన్ని రీక్రియేట్ చేయాల్సి వచ్చింది. హాలోవీన్ అంటే మనకు ఇష్టమైన పాత్రలు, పాప్ కల్చర్ మూమెంట్స్‌గా మారడం. కొన్నిసార్లు అవి భయపెట్టొచ్చు, కొన్నిసార్లు ఫన్నీగా ఉండొచ్చు, మరికొన్నిసార్లు అది ఒక నివాళి. అమ్మ (శ్రీదేవి), రిషి అంకుల్, అమ్రిష్ సర్‌ల కంటే ఐకానిక్ ఎవరుంటారు!!" అని ఆమె పేర్కొన్నారు.జాన్వీ పోస్ట్‌పై బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నటి కరీనా కపూర్ "టూ టూ గుడ్" అని కామెంట్ చేయగా, ఆమె సోదరి కరిష్మా కపూర్ హార్ట్ ఎమోజీలతో తన ప్రేమను వ్యక్తం చేశారు. భారతీయ సినిమా తొలి మహిళా సూపర్‌స్టార్‌గా కీర్తి పొందిన శ్రీదేవి, 'సద్మా', 'మిస్టర్ ఇండియా', 'చాందిని', 'లమ్హే' వంటి ఎన్నో మరపురాని చిత్రాలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆమె నటించిన 'నగీనా' చిత్రం అప్పట్లో ఓ సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే పాత్రలో జాన్వీ కనిపించడంతో అభిమానులు శ్రీదేవిని గుర్తుచేసుకుంటున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com